RNI NO : TEL TEL2023/46567

# అక్షర వేదం

తెలుగు దిన పత్రిక

ప్రతి అక్షరం ప్రజల పక్షం

www.aksharavedam.com

**విలేకరులు కావలెను**

తెలంగాణ ప్రాంతం అన్ని జిల్లాల నుండి స్టాఫ్ రిపోర్టర్లు, జిల్లా ఇంచార్జిలు, మండల రిపోర్టర్లు అర్జెంటుగా కావలెను అనుభవం ఉన్నా లేకున్నా తీసుకోబడును.

చీఫ్ ఎడిటర్: పందిళ్ల రవీందర్ (9030653934)

ఎడిటర్ : పొన్నం ప్రసాద్ గౌడ్ (9666992524)

కరీంనగర్ సంపుటి : 03 సంచిక - 151 పేజీలు - 08 వెల - 02/- గురువారం 24 ఏప్రిల్ 2025



## పార్టీ పదవుల్లో సీనియర్లకే పెద్దపీట

- పిసిసి అబర్వార్ల సమావేశంలో మీనాక్షి వెల్లడి
- సమావేశానికి రానివారి పేర్లు తొలగింపు

**అక్షరవేదం/హైదరాబాద్,ఏప్రిల్ 23:** కాంగ్రెస్ పార్టీ పదవుల్లో సీనియర్లకు పెద్ద పీట వేయనున్నారు. కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్ చార్జీ మీనాక్షి నటరాజన్ ఆధ్వర్యంలో బుధవారంగాంధీభవన్ లో పీసీసీ అబ్జర్వర్ల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి 70 మంది అబ్జర్వర్లను ఆహ్వానించగా.. మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరితోపాటు మరో ఐదుగురు రాలేదు. దీంతో వారని ఆ పదవి నుంచి తొలగించారు. అదే విధంగా మీటింగ్ కు ఆలస్యంగా వచ్చిన వారిపైనా వేటు- పడింది. 2017 నుంచి పార్టీలో ఉన్న వారికే పదవులు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నారు. మండల, బ్లాక్ అధ్యక్షుల నియామకం కోసం జిల్లాకు ఇద్దరు అబ్జర్వర్లను నియమిస్తున్నట్టు కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్ తెలిపారు. ప్రతి మండలం నుంచి పార్టీ మండలాధ్యక్ష పదవి కోసం ఐదుగురి పేర్లను పంపాలని సూచించారు. అదే విధంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్ష పదవి కోసం మూడు పేర్లను పీసీసీకి పంపాలని అబ్జర్వర్లకు మీనాక్షి నటరాజన్ సూచించారు. పార్టీ నాయకత్వంలో మహిళల ప్రాతినిధ్యం పెరగాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీకి చాలా చరిత్ర ఉందని, బ్రిటీష్ వాళ్లతో పోరాటం చేసిందని అన్నారు. కాంగ్రెస్ జాతీయ పార్టీ అని, జాతీయ స్థాయి ఆలోచనలతోనే ముందుకు పోతుందని అన్నారు. గాంధీ సిద్ధాంతాలతోనే పార్టీ ముందుకు సాగుతుందని అన్నారు. పార్టీ సిద్ధాంత ప్రచారం, సంస్థాగత పటిష్టత గ్రామస్థాయి నుంచి జరగాలని అన్నారు. ఈ విషయంలో

వివరాలు 2లో

## ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నిక

- ఓటు హక్కు వినియోగించుకున్న 66మంది
- 25న కౌంటింగ్‌కు ఏర్పాట్లు



**అక్షరవేదం/హైదరాబాద్,ఏప్రిల్ 23:** హైదరాబాద్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. మొత్తం 77.56 శాతం ఓటింగ్ నమోదు అయ్యింది. 66 మంది బీజేపీ, కాంగ్రెస్, ఎంఐఎం కార్పొరేటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అలాగే 22 మంది బీజేపీ, కాంగ్రెస్, ఎంఐఎం ఎంపీలు, ఎమ్మెల్సీ లు, ఎమ్మెల్యేలు ఈ ఎన్నికలో ఓటు వేయగా.. బీఆర్ఎస్ మినహా అన్ని పార్టీల ఎక్స్ అఫీషియో, కార్పొరేటర్లు ఓటింగ్‌లో పాల్గొన్నా రు. బుధవారం ఉదయం 8 గంటలకు పోలింగ్ ప్రారంభమవగా.. సాయంత్రం 4 గంటలకు ముగిసింది. జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో రెండు

వివరాలు 2లో




## కొత్త లోగోను ఆవిష్కరించిన హైడ్రా

**అక్షరవేదం/హైదరాబాద్,ఏప్రిల్ 23:** నగరంలోని ప్రభుత్వ స్థలాలు, చెరువుల పరిరక్షణకు కృషి చేస్తున్న హైడ్రా.. ఇకపై కొత్త లోగోతో తన కార్యకలాపాలను కొనసాగించనుంది. ఇన్నాళ్లు ఈవీడీఎం లోగోతోనే ప్రజల్లోకి వచ్చిన హైడ్రా.. తాజాగా లోగోను మార్చింది. హైదరాబాద్ నగరాన్ని సూచిస్తూ హెచ్(ఐ) అక్షరంపై నీటి బొట్టు ఉన్న లోగోను రూపొందించింది. జల సంరక్షణ చేపడుతూనే నగరాన్ని విపత్తుల నుంచి రక్షించుకుందామని సూచిస్తూ కొత్త లోగోను తీర్చిద్దారు. ఈ లోగోను అధికారికంగా ఆమోదించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్.. హైడ్రా కార్యాలయంతోపాటు

వివరాలు 2లో

## ఉగ్రమూకలు సైనిక దుస్తుల్లో వచ్చి కాల్పులు

- సైన్యాన్ని చూసి వణికిపోయిన బాధితులు
- పోల్చుకోలేక వదిలిపెట్టమని ప్రాధేయపడిన ఇల్లాలు
- బాధితులకు అండగా ఉంటామన్న హోంమంత్రి



**అక్షరవేదం/శ్రీనగర్, ఏప్రిల్ 23:** జమ్మూకశ్మీర్‌లోని పహల్గాం సమీప బైసరన్ లోయలో సైనికుల దుస్తుల్లో వచ్చిన అయిదుగురు ముష్కరులు మహిళలు, చిన్నారులను వదిలిపెట్టి పురుషులే లక్ష్యంగా దాడులు చేయడంతో 28 మంది పర్యటకులు ప్రాణాలు కోల్పోయారు. ఈ క్రూరమైన దాడిలో బయటపడిన బాధితులు తీవ్ర భయభ్రాంతులకు గురయ్యారు. ఉగ్రదాడి సమాచారం అందుకున్న సైనికులు ఘటనా స్థలానికి వెళ్లి.. వారిని రక్షించడానికి ప్రయత్నిస్తుండగా అక్కడ ఉన్న పర్యటకులు.. వారు కూడా ఉగ్రవాదులే

వివరాలు 2లో



**అక్షరవేదం/న్యూఢిల్లీ,ఏప్రిల్ 23:**

కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్యను, డిప్యూటి సిఎం డీకే శివ కుమార్‌ను చంపేస్తామంటూ బెదిరింపులు వచ్చాయి. సింధార్ రాజపుత్ పేరుతో బెదిరింపు మెయిల్స్ వచ్చినట్లు విధానసౌధ స్టేషన్ పోలీసులు గుర్తించినట్లు తెలుస్తోంది. ఇద్దరు నాయకులను చంపి, వారి మృతదేహాలను రిఫ్రిజిరేటర్, ట్రాలీ బ్యాగ్‌లో నింపుతామని మెయిల్ లో హెచ్చరించారు. ఈమెయిల్ ప్రకారం.. రాంపురకు చెందిన ప్రభాకర్ అనే వ్యక్తికి తాను కోటి రూపాయలు అప్పుగా ఇచ్చానని, దానిని ఇంకా తిరిగి చెల్లించలేదని రాజ్‌పుత్ పేర్కొన్నాడు. ప్రభాకర్ వెంటనే డబ్బును తిరిగి ఇవ్వాలని, అలా చేయకపోతే ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రిని చంపేస్తామని వార్నింగ్ ఇచ్చాడు. దీంతో బెదిరింపు ఇమెయిల్ పై ఉన్నత స్థాయి పోలీసు బృందం దర్యాప్తును ప్రారంభించింది.

## జనతా గ్యారేజ్‌లా తెలంగాణ భవన్

- బాధితులకు అండగా గులాబీ జెండా
- రజతోత్సవ వేడుక ఏర్పాట్లను పరిశీలించిన కెటిఆర్
- కాశ్మీర్ ఉగ్రదాడి మృతులకు నివాళి



**అక్షరవేదం/వరంగల్,ఏప్రిల్ 23:** తెలంగాణ భవన్ ఒక జనతా గ్యారేజ్‌లా మారిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. బాధితులకు అండగా నిలిచేది గులాబీ జెండా ఒక్కటే అని తెలిపారు. వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో 27న బీఆర్ఎస్ రజతోత్సవ సభ ఏర్పాట్లను కేటీఆర్ పరిశీలించారు. ఈ సందర్భంగా పహల్గాం ఉగ్రదాడి ఘటనలో మరణించిన భారతీయులకు సభా ప్రాంగణం వద్ద రెండు నిమిషాల పాటు నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ఒక ఉద్యమ సంస్థగా ఏర్పడి.. బోధించు, సమీకరించు, పోరాడు అనే ప్రజాస్వామ్య పద్ధతిలో తెలంగాణను సాధించాలనే నినాదంతో పురుడు

వివరాలు 2లో



## తెలంగాణలో పెరుగుతున్న ఉష్ణోగ్రతలు

- ఉత్తర తెలంగాణలో 45 డిగ్రీలకు చేరిక

**అక్షరవేదం/హైదరాబాద్,ఏప్రిల్ 23:** తెలంగాణలో భారీ ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ శాఖ వెల్లడించింది. ఉత్తర తెలంగాణ జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసింది. ఆదిలాబాద్, కొమరం భీమ్, ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, మంచిర్యాల, రాజన్న సిరిసిల్ల, పెద్దపల్లి జిల్లాలకు రెడ్‌అలర్ట్ ప్రకటించింది. రెడ్ అలర్ట్ ఉన్న జిల్లాల్లో 45 డిగ్రీలకు పైగా

వివరాలు 2లో

## అందరి ఆమోదంతోనే భూ భారతి

- భూముల సమస్యలకు చెక్ పెట్టేలా మార్పులు
- భూభారతి అవగాహన సదస్సులో మంత్రి పొంగులేటి



**అక్షరవేదం/సూర్యాపేట,ఏప్రిల్ 23:** భూ భారతి చట్టాన్ని అందరి ఆమోదంతోనే అమలు చేశామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. కొంతమంది వీఆర్వోలు కేసీఆర్ చెప్పిన పనులు చేయలేదని అర్ధరాత్రికి రాత్రి వీఆర్వో వ్యవస్థను రద్దు చేశారన్నారు. త్వరలో రెవిన్యూ వ్యవస్థలో జీపీఏ వ్యవస్థను తీసుకొస్తామని అన్నారు. జిల్లాలో జరిగిన భూభారతి అవగాహన సదస్సులో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. నూతనకల్ మండల కేంద్రంలో జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం ఏదైనా కొత్త చట్టం తీసుకొస్తే ప్రజలకు ఉపయోగపడాలి కాని భారంగా మారకూడదన్నారు. దొరగారి గొప్పతనం ... స్వార్థం కోసం.. నలుగురు వ్యక్తులు.. నాలుగు గోడల మధ్య కూర్చొని ధరణి చట్టం తీసుకొచ్చారని.. ధరణి అమలు చేసే సమయంలో

వివరాలు 2లో

## కొత్త లోగోను ఆవిష్కరించిన హైడ్రా

(మొదటి పేజీ తరువాయి)

– సిబ్బంది యూనిఫాం, వాహనాలపై కొత్త లోగోను ముద్రించాలని సిబ్బందిని ఆదేశించారు. కమిషనర్ ఆదేశాల మేరకు సిబ్బంది హైడ్రా అధికారిక సోషల్ మీడియా ఖాతాల్లో కొత్త లోగోను అప్‌డేట్ చేసింది.

## ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నిక

(మొదటి పేజీ తరువాయి)

పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. మొత్తం ఓటర్ల సంఖ్య 112 మంది ఉన్నారు. వీరిలో 31 మంది ఎక్స్ అఫీషియో సభ్యులు ఓటు– వేసేందుకు భవన నిర్వహణ విభాగం గదిలో పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు– చేయగా.. 81 మంది కార్పొరేటర్ల కోసం లైబ్రరీ హాల్‌లో ఓటు– వేసేందుకు ఏర్పాట్లు– చేశారు. ఈ నెల 25న జీహెచ్‌ఎంసీ ప్రధాన కార్యాలయంలో కౌంటింగ్ జరుగనుంది. గత 22 ఏళ్లుగా హైదరాబాద్ లోకల్ బాడీ ఎన్నికలు ఏకగ్రీవం అవుతూ వస్తోంది. అయితే 22ఏళ్ల తర్వాత తొలిసారిగా హైదరాబాద్ లోకల్ బాడీ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ జరిగింది. ఈ ఎన్నికల్లో బీజేపీ, ఎంఐఎం పార్టీలు పోటీ– చేస్తున్నారు. ఎంఐఎం అభ్యర్థిగా మిర్జా రియాజ్ ఉల్ హాసన్, బీజేపీ అభ్యర్థిగా గౌతమ్ రావు బరిలోకి దిగారు. ఎన్నిక నేపథ్యంలో జీహెచ్‌ఎంసీ ప్రధాన కార్యాలయం వద్ద భారీగా పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. దాదాపు 200 మీటర్ల నుంచే రాకపోకలను పూర్తిగా నిలిపివేశారు. జీహెచ్‌ఎంసీ కార్యాలయం చుట్టూ బారికేడ్లను ఏర్పాట్లు– చేశారు. దాదాపు 500 మంది పోలీసులతో పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు– చేశారు. దాదాపు 22 సంవత్సరాల తరువాత జరుగుతున్న ఈ ఎన్నికకు కోసం ఎన్నికల అధికారులు కూడా కట్టు–దిట్టమైన ఏర్పాట్లు– చేశారు. ఈరోజు జీహెచ్‌ఎంసీ కార్యాలయానికి సెలవు ప్రకటించారు. ఈనెల 25న ఉదయం 10 గంటల నుంచి కౌంటింగ్ ప్రారంభంకానుంది.

## అఘోరీకి లింగ నిర్ధారణ పరీక్షలు

### - న్యాయమూర్తి ఆదేశాలు

**అక్షరవేదం/సంగారెడ్డి,ఏప్రిల్ 23:** చీటింగ్ కేసులో అరెస్టయిన అఘోరీకి సంగారెడ్డి జైలు అధికారులు షాక్ ఇచ్చారు. ఆడ, మగ తేలకుండా ఏ బ్యారక్‌లోనూ ఉంచలేమంటూ అధికారులు తేల్చి చెప్పారు. అఘోరీని తిరిగి పంపించిన సంగారెడ్డి జైలు అధికారులు.. లింగ నిర్ధారణ జరిగితే గాని ఇక్కడ ఉంచుకోలేమని స్పష్టం చేశారు. న్యాయమూర్తి ఆదేశాల మేరకు డాక్టర్ల వైద్య పరీక్షల అనంతరం లింగ నిర్ధారణ జరిగే అవకాశం ఉంది. పరీక్షల తర్వాత చంచల్ గూడ జైలుకు తరలించే అవకాశం ఉంది. కాగా, తెలుగు రాష్ట్రాల్లో సంచలనంగా మారిన అఘోరీని పోలీసులు ఎట్టకేలకు అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. ఓ మహిళను మోసం చేసిన కేసులో అఘోరీని చేవెళ్ల కోర్టులో హాజరుపర్చగా.. న్యాయమూర్తి 14 రోజులు రిమాండ్ విధించారు. మరో వైపు, సంగారెడ్డి జైలుకు తరలిస్తున్న సమయంలో అఘోరీ అరుపులతో హడావుడి చేశాడు. తన భార్య వర్షిణిని తనతోనే ఉంచాలంటూ పట్టుబట్టాడు.

## తెలంగాణలో పెరుగుతున్న ఉష్ణోగ్రతలు

(మొదటి పేజీ తరువాయి)

ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉన్నట్లు– వాతావరణ శాఖ పేర్కొంది. రెడ్ అలర్ట్ జారీ చేసిన తొమ్మిది జిల్లాలు మినహా మిగిలిన జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. రాత్రి కనిష్ఠ ఉష్ణోగ్రతలు పెరగనున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర వడగాల్పుల ప్రభావం ఉందని.. ఆదిలాబాద్, కొమరం భీమ్ ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, మంచిర్యాల, కామారెడ్డి, మెదక్ మహబూబ్‌నగర్ జిల్లాలకు వడ గాల్పుల హెచ్చరికలను వాతావరణ శాఖ జారీ చేసింది.

## ఎసిబికి చిక్కిన ఇద్దరు అధికారులు

**అక్షరవేదం/పెద్దపల్లి,ఏప్రిల్ 23:** అవినీతి నిరోధక శాఖకు మరో రెండు అవినీతి తిమింగళాలు చిక్కాయి. పెద్దపల్లి జిల్లాలో లంచం తీసుకుంటూ ఇద్దరు అధికారులు రెడ్ హ్యాండెడ్ గా ఎసిబి అధికారులకు పట్టుబడ్డారు. ఎస్ఆర్ఎస్పీ సూపరింటెండెంట్ శ్రీధర్‌బాబు, సీనియర్ అసిస్టెంట్ సురేష్.. ఓ ఉద్యోగి సెలవు విషయంలో లంచం డిమాండ్ చేసినట్లు తెలుస్తోంది. దీంతో సదరు ఉద్యోగి ఎసిబి అధికారులను ఆశ్రయించాడు. ఈ క్రమంలో పక్కా ప్లాన్ ప్రకారం.. సదరు ఉద్యోగి నుంచి రూ.20 వేలు లంచం తీసుకుంటుండగా ఇద్దరు అధికారులను పట్టు–కున్నారు. వారిని అదుపులోకి తీసుకున్న ఎసిబి అధికారులు.. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## కాశ్మీర్ దాడి ఇంటిలిజెన్స్ వైఫల్యం

### - ఎఐఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ ఓవైసీ

**అక్షరవేదం/హైదరాబాద్,ఏప్రిల్ 23:** జమ్మూకాశ్మీర్ పహల్గామ్ ఉగ్రదాడిని ఎఐఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ ఒవైసీ ఖండించారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 'ఇంటెలిజెన్స్ వైఫల్యం వల్లే ఈ దాడి జరిగింది. ఈ దాడికి కేంద్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలి. ఈ దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలి' ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం పహల్గామ్‌లో నిన్న జరిగిన ఉగ్రదాడిలో అమాయక ప్రజలు చనిపోయారు. వారిని విచక్షణారహితంగా చంపారు. చంపేముందు ఉగ్రవాదులు వారి మతం గురించి అడిగారు. ఈ దాడిని మేము తీవ్రంగా ఖండిస్తున్నాము. ప్రభుత్వం ఉగ్రవాదులను శిక్షిస్తుందని ఆశిస్తున్నాము. ఉగ్రవాదుల చేతిలో మరణించిన వారి కుటు–ంబాలకు మేము అండగా నిలుస్తాము. గాయపడిన వారు వీలైనంత త్వరగా కోలుకోవాలని కోరుకుటు–న్నాము అని ఒవైసీ అన్నారు.

## పార్టీ పదవుల్లో సీనియర్లకే పెద్దపీట

(మొదటి పేజీ తరువాయి)

పార్టీ నాయకత్వం చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని గుజరాత్ మోడల్ గా చేపట్టాలని అధినాయకత్వం నిర్ణయించిందని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను విస్తారంగా జనంలోకి పోవాలని అన్నారు. సిద్ధాంత పోరాటానికి సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. దేశంలోనే మొదటి సరిగా తెలంగాణ లో కులగణన, 42 శాతం రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణ చేపట్టడం చరిత్రాత్మకమని కొనియాడారు. దేశంలో ఎక్కడా లేని విధంగా అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిందని అన్నారు. ప్రభుత్వం విప్లవాత్మకంగా చేపట్టిన కార్యక్రమాలను మనం ప్రజల్లోకి విస్తృతంగా తీస్కెళ్లాలని అన్నారు. ఏప్రిల్ 25 నుంచి 30వ తేదీ వరకు జిల్లా స్థాయి సమావేశాలు జరగనున్నాయని ప్రకటించింది. ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ జాతీయ పార్టీ జాతీయ స్థాయి ఆలోచనలతో పార్టీ పని చేస్తుంది.. పార్టీ సిద్ధాంత ప్రచారం, సంస్థాగత పటిష్టత గ్రామస్థాయి నుంచి జరగాలి అని సూచనలు చేసింది. ఈ విషయంలో పార్టీ నాయకత్వం చాలా చిత్తశుద్ధితో సీరియస్ గా పని చేయాలని హెచ్చరించింది. ఈ దేశంలోనే మొదటి సరిగా తెలంగాణలో కుల గణన చేసి 42 శాతం రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణ చేపట్టడం చరిత్రాత్మక నిర్ణయం అన్నారు. అలాగే, దేశంలో ఎక్కడా లేని విధంగా అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టింది.. అయితే, దేశంలో మోడీ సర్కార్, గత రాష్ట్ర ప్రభుత్వం చేపట్టని సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు మన ప్రభుత్వం చేపట్టింది.. ప్రభుత్వం విప్లవాత్మకంగా చేపట్టిన కార్యక్రమాలను మనం ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలి అని మీనాక్షి నజరాజన్ పేర్కొన్నారు.

## ఉగ్రమూకలు సైనిక దుస్తుల్లో వచ్చి కాల్పులు

(మొదటి పేజీ తరువాయి)

అనుకొని భయంతో వణికి పోయారు. సైనికుల దుస్తుల్లో రావడం వల్ల పర్యాటకులు ముందుగా ప్రమాదాన్ని గుర్తించలేదు. అందుకే సాయం చేయడానికి వచ్చిన అసలు భారత సైపనికులను చూసి కూడా వణికిపోయారు. ఉగ్రవాదులు మళ్లీ ఆర్మీ దుస్తుల్లో తమపై దాడి చేయడానికి వచ్చారేమో అనుకొని సైనికులను చూసిన ఓ మహిళ తన చిన్నారిని ఏమీ చేయొద్దని బోరున విలపిస్తూ.. చేతులు జోడించి వారిని వేడుకుంది. ఇతర పర్యటకులు కూడా భయంతో తమ పిల్లలను దాచడానికి ప్రయత్నించారు. ఓ సైనికుడు వారికి ధైర్యం చెప్తూ.. తాము భారత ఆర్మీ నుంచి.. మిమ్మల్ని రక్షించడానికే ఇక్కడికి వచ్చామని భరోసా ఇచ్చారు. దీనికి సంబంధించిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఉగ్రవాద దాడిలో తన భర్త మరణాన్ని చూసి షాక్‌కు గురైన ఆ మహిళ అందులో నుంచి బయటకు రాలేకపోతున్నారని.. ఆ బాధలో రోదిస్తూనే ఉన్నారని భద్రతా బలగాలు పేర్కొన్నాయి. కశ్మీర్‌లో పౌరులపై జరిగిన అత్యంత దారుణమైన ఉగ్రదాడుల్లో ఇది ఒకటి. పాకిస్థాన్‌కు చెందిన నిషేధిత 'లష్కరే తయ్యిబా' అనుబంధ విభాగం 'ద రెసిస్టెన్స్ ఫ్రంట్' ఈ మారణహోమానికి తెగబడినట్లు ప్రకటించుకుంది. సైనికుల దుస్తుల్లో వచ్చిన అయిదుగురు ముష్కరులు ఈ ఘాతుకానికి పాల్పడ్డారని తెలుస్తోంది. మంగళవారం మధ్యాహ్నం 3 గంటల సమయంలో ఈ దారుణం చోటుచేసుకుంది. దుండగులు అతి సమీపం నుంచి తుపాకులు ఎక్కుపెట్టి తూటాల వర్షం కురిపించారు. మహిళలు, చిన్నారులను వదిలిపెట్టి పురుషులే లక్ష్యంగా దాడి చేశారు. 28 మంది పర్యటకులు ప్రాణాలు కోల్పోయారు. పదుల సంఖ్యలో గాయపడ్డారు. కాల్పుల శబ్దం విని అప్రమత్తమైన భద్రతా బలగాలు హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకొని ఉగ్రవాదుల కోసం వేట మొదలుపెట్టాయి. ప్రధాని మోదీ సూచన మేరకు కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా మంగళవారం రాత్రి శ్రీనగర్‌కు చేరుకున్నారు. మృతుల్లోఇద్దరువిదేశీయులుఉన్నట్లు అధికారులు గుర్తించారు.

## జనతా గ్యారేజ్‌లా తెలంగాణ భవన్

(మొదటి పేజీ తరువాయి)

పోసుకుంటున్న సంస్థ టీఆర్ఎస్ అని తెలిపారు. హిమాలయాల స్థాయికి తెలంగాణను తీసుకొచ్చి పార్టీ బీఆర్ఎస్ అని అన్నారు. ప్రజలు ఇచ్చిన బాధ్యతను అద్భుతంగా నిర్వహిస్తున్న పార్టీ బీఆర్ఎస్ అని తెలిపారు. దేశం మొత్తంలో గుర్తింపు తెచ్చుకున్న పార్టీ బీఆర్ఎస్ అని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజల గుండె ధైర్యం గులాబీ జెండా అని చెప్పారు. రాష్ట్రంలో ఏ వర్గ ప్రజలకు కష్టమొచ్చినా తెలంగాణ భవన్‌కు వస్తున్నారని అన్నారు. జనతా గ్యారేజీ మాదిరిగా ప్రజల కోసం పనిచేస్తున్న పార్టీ బీఆర్ఎస్ అని వ్యాఖ్యానించారు. రాష్ట్ర ప్రజలందరూ గులాబీ జెండాకు జై కొడుతున్నారని చెప్పారు. రజతోత్సవ సభకు వరంగల్ వేదిక కావడం గర్వకారణమని కేటీఆర్ అన్నారు. ఎల్కతుర్తి సభకు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బంది లేకుండా వెయ్యి ఎకరాల్లో పార్కింగ్ సౌకర్యం ఏర్పాటు– చేశామని చెప్పారు. 30–40 వేల వాహనాలు వచ్చినా ఎలాంటి ఇబ్బంది ఉండదన్నారు. 10 లక్షల వాటర్ బాటిల్స్, మజ్జిగ ప్యాకెట్లు–, వెయ్యికి పైగా వైద్య బృందాలు, 20 అంబులెన్స్‌లు ఏర్పాటు చేశామని చెప్పారు. ఇంత చక్కటి ఏర్పాట్లు చేసిన ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకత్వానికి ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో కరెంటు మీద నమ్మకం లేదని కేటీఆర్ అన్నారు. అందుకే సభ కోసం 200 జనరేటర్లను ప్రత్యేకంగా ఏర్పాటు చేశారని తెలిపారు. ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకులందరూ సభ ఏర్పాట్లను పరిశీలిస్తున్నారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ చరిత్రలోనే ఎల్కతుర్తి సభ భారీ బహిరంగ సభగా నిలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కేసీఆర్‌ను చూడాలె... ఆయన మాట వినాలని ప్రజలు ఉర్రూతలు ఊగుతున్నారని అన్నారు. బండి ఎనక బండి గట్టి పద్ధతిలో పెద్ద ఎత్తున సూర్యాపేట రైతన్నలు వస్తున్నారని తెలిపారు. సభ కోసం 2వేల మంది వాలంటీ–ర్లు పనిచేస్తున్నారని పేర్కొన్నారు. ఈ నెల 27న 12796 గ్రామ పంచాయతీల్లో గులాబీ జెండాలు ఎగురవేయాలని పిలుపునిచ్చారు. కదం తొక్కిన ఉత్సాహంతో ఛలో వరంగల్ సభకు చేరుకుందామని అన్నారు. కాంగ్రెస్ అరాచక పాలనను వరంగల్ సభలో ఎండగడుదామని అన్నారు. 11 ఏళ్లుగా బీజేపీ తెలంగాణకు అన్యాయం చేస్తుందని కేటీఆర్ విమర్శించారు. కేసీఆర్ సందేశాన్ని గులాబీ సైనికులు ప్రతి గ్రామానికి చేర్చాలని సూచించారు.

## అందరి ఆమోదంతోనే భూభారతి

(మొదటి పేజీ తరువాయి)

వంద రోజులు రిజిస్ట్రేషన్లు జరగలేదన్నారు. గత ప్రభుత్వంలో కబ్జా చేసిన ప్రభుత్వ భూములను.. అక్రమ పట్టాలను రద్దు చేస్తామన్నారు. భూభారతిపై రైతులు అవగాహన కల్పించేందుకే అవగాహన సదస్సులు ఏర్పాటు– చేస్తున్నామని.. భూభారతి చట్టంలో తహశీల్దార్ నుంచి సీసీఎల్ఏ స్థాయి వరకు సమస్యలు పరిష్కరించేందుకు వెసులుబాటు కల్పిస్తామన్నారు. భూమి రిజిస్ట్రేషన్ కు ముందు తప్పనిసరిగా భూ సర్వే చేసి మ్యాప్ తయారు చేయాల్సి ఉంటుదని.. భూభారతి పోర్టల్ లో అన్ని సమస్యలకు స్వయంగా దరఖాస్తు చేసుకునేలా రూపొందించారు. భూమిలేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామన్నారు. భూ సమస్యలు పరిష్కరించేందుకు అధికారులే ప్రజల వద్దకు వస్తారని.. భూములున్న ఆసాములు, రైతులు తమ భూమి భద్రంగా ఉందని గుండెపై చేయి వేసుకుని నిద్దురపోవాలన్న లక్ష్యంతో భూభారతి రూపొందించామన్నారు. రాష్ట్రంలోని నాలుగు మండలాల్లో భూభారతి పైలెట్ ప్రాజెక్టు కింద అమలు చేస్తున్నామని, ఒక్క రూపాయి ఫీజు లేకుండా భూ సమస్యలను పరిష్కరిస్తామని.., అధికారులనే క్షేత్రస్థాయికి పంపిస్తున్నామన్నారు. నెలాఖరులోగా నాలుగు మండలాల్లో అన్ని వివరాలు సేకరించి, జూన్ 2న పూర్తిస్థాయిలో అమలు చేస్తామన్నా రు. మే1వ తేదీ నుంచి మరో 28 జిల్లాల్లో ఒక్కో మండలాన్ని పైలెట్ ప్రాజెక్టు కింద తీసుకుని భూభారతిని అమలు చేస్తామన్నారు. పైలెట్ మండలాల్లో క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యల పరిష్కారంకోసం ఏమైనా సూచనలు వస్తే నియమనిబంధనల్లో మార్పులు, చేర్పులు చేస్తామన్నారు. గత ప్రభుత్వం అనాలోచనతో 2020 ధరణి చట్టాన్ని తీసుకొచ్చి... ప్రజలకు అనేక ఇబ్బందులకు గురిచేసిందన్నారు. ధరణి చట్టాన్ని తీసుకొచ్చిన మూడేళ్ల వరకు నియమ నిబంధనలు రూపొందించలేదని... విధివిధానాలు స్పష్టంగా తెలియజేయలేదని.. కేసీఆర్ నోట ఏది వస్తే ఆ మాట ప్రకారమే నడుచుకుందన్నారు. ప్రజలు పడుతున్న ఇబ్బందుల నుంచి విముక్తి చేసేందుకు ఇందిరమ్మ రాజ్యంలో 2025లో భూభారతి చట్టాన్ని తెచ్చామన్నారు. ఏ చట్టమైన ప్రజలకు చుట్టంలాగా, భద్రత కల్పించేలా ఉండాలే తప్ప ప్రజలకు శాపంగా మారకూడదన్నారు. ధరణి పేరుతో భూములు లాక్కున్న వారిపై చర్య లు ఉంటాయని, రాష్ట్రంలో అన్ని రెవెన్యూ గ్రామాలకు అధికారులను నియమిస్తామని మంత్రి తెలిపారు. మే10వ తేదీలోగా సర్వేయర్లు, వీఆర్వోలు, వీఆర్ఏలే మండలాలకు వస్తారని తెలిపారు. గ్రామాల్లో భూదాన్, వక్ఫ్, ప్రభుత్వ భూములను కబ్జా చేస్తే నేరుగా ఫిర్యా దు చేసే అవకాశం ఈ చట్టంలో ఉందని, ఇందుకు సంబంధించిన సమాచారం రెవెన్యూ మంత్రి, కార్యదర్శి వద్దే ఉంటు–ందన్నారు. అధికారులు ఉద్దేశ్యపూర్వకంగా తప్పులు చేస్తే వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. సాదాబైనామాలన కింద ఆన్‌లైన్‌లో ఉన్నటు–వంటి అర్హత గల దరఖాస్తులను పరిష్కరిస్తామన్నారు. మే నెల నుంచి ఇళ్లను ప్రారంభించేందుకు ప్రోసిడింగ్స్ అందిస్తామన్నారు. రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి ఇబ్బందిగా ఉన్నా ప్రభుత్వం రైతుభరోసా, రుణమాఫీ, మహాలక్ష్మి, సబ్సిడీగ్యాస్, సన్నబియ్యం పంపిణీ, ఆరోగ్యశ్రీ, రాజీవ్ యువ వికాసం, తదితర పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తుందన్నారు. సదస్సులో మంత్రి పొంగులేటితో పాటు– , భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే మందుల సామేలు, కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ పాల్గొన్నారు.

## ఎన్నికల కేసు కొట్టివేతకు రేవంత్ పిటిషన్

**అక్షరవేదం/హైదరాబాద్,ఏప్రిల్ 23:** తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. నాంపల్లి ప్రజాప్రతినిధుల కోర్టులో విచారణలో ఉన్న కేసు కొట్టివేయాలని పిటిషన్‌లో కోరారు. గతేడాది ఎన్నికల ప్రచారంలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెంలో కాంగ్రెస్ నిర్వహించిన సభలో రేవంత్ రెడ్డి చేసిన ప్రసంగంపై భాజపా నేత కాసం వెంకటేశ్వర్లు పరువు నష్టం దావా వేశారు. భాజపాకు పరువు నష్టం కలిగేలా రేవంత్ రెడ్డి మాట్లాడారంటూ ఫిర్యాదు చేశారు. కాసం పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన ప్రజాప్రతినిధుల కోర్టు.. విచారణలో భాగంగా సాక్షుల వాంగ్మూలం నమోదు చేసింది. భాజపా మళ్లీ అధికారంలోకి వస్తే రిజర్వేషన్లు రద్దు చేస్తుందని రేవంత్ రెడ్డి ఎన్నికల సమయంలో చెప్పారని కాసం తన పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ పిటిషన్‌పై ప్రజాప్రతినిధుల కోర్టు విచారణ చేపట్టింది. ఈ నేపథ్యంలో రేవంత్ రెడ్డి ప్రసంగం ఆడియో, వీడియో క్లిప్పింగ్‌లను సైతం కాసం కోర్టుకు సమర్పించారు. దీంతో విచారణలో ఉన్న ఈ కేసును కొట్టేయాలని సీఎం రేవంత్ రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. కేసు విచారణ చేపట్టవద్దని, మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. అలాగే, కోర్టు హాజరు నుంచి తనకు మినహాయింపు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ పిటిషన్‌పై గురువారం హైకోర్టులో విచారణ జరిగే అవకాశం ఉంది.



## వీరే ఆ టెర్రరిస్టులు



**అక్షరవేదం/కశ్మీర్,ఏప్రిల్ 23:** కశ్మీర్ ఫహల్గామ్‌లో ఇటీవల నరమేథం సాగించినట్లు అనుమానిస్తున్న ఉగ్రవాదులు ముగ్గురి ఊహాచిత్రాలను (స్కెచ్) జమ్మూ కశ్మీర్ పోలీసులు బుధవారం విడుదల చేశారు. వీరికి సంబంధించిన వివరాలు , ఆచూకి ఉంటే తమకు తెలియచేయాలని ప్రకటన వెలువరించారు. మంగళవారం ముష్కరులు జరిపిన అతి సమీపపు కాల్పుల్లో 26 మంది మృతి చెందారు. వీరిలో ఎక్కువగా పర్యాటకులే ఉన్నారు. రెండు మూడు రకాల స్కెచ్‌లను , ఘటనాస్థలిలోని ప్రత్యక్ష సాక్షుల కథనాల మేరకు ఇప్పుడు విడుదల చేశారు. ఉగ్రవాదుల మూకను పట్టుకోవడానికి పోలీసు బలగాల దర్యాప్తు ముమ్మరం అయింది. ఉగ్రవాదులు ముగ్గురూ యువకులే. వీరిలో నూనుగు మీసాలు, చిన్నపాటి గడ్డంతో ఉన్నవాడు కూడా ఒక్కడున్నాడు. ఈ ఉగ్రవాద అనుమానితుల పేర్లు అసిఫ్ ఫౌజీ, సులేమాన్ షా, అబూ తల్హా అని , వీరికి మూసా, యూనస్, అసిఫ్ అనే మారు పేర్లు కూడా ఉన్నాయని అధికారులు తెలిపారు. కశ్మీర్‌లో ఇంతకు ముందు జరిగిన పలు ఉగ్రవాద దాడుల వెనుక వీరు ఉన్నట్లు, ఇప్పుడు జరిపింది వీరి చర్యలలో పరాకాష్ట వంటిదని వివరించారు. పాకిస్థాన్ కేంద్రీకృత ఉగ్రవాద సంస్థ లష్కరే తోయిబాకు అనుబంధంగా కొత్తగా పుట్టుకొచ్చిన ది రెసిస్టెంట్స్ ఫోర్స్ ( ఆర్ఎఫ్)కు చెందిన వారుగా వీరిని అనుమానిస్తున్నారు. ఫహల్గామ్‌లోని బైసారన్ పర్యాటక పచ్చికమైదానాలలో వీరు రక్తపాతం సృష్టించి వెళ్లారు. నిషేధిత లష్కరే తోయిబా ఆగకుండా జరుపుతున్న ఉగ్రవాద దాడుల జాబితాలో ఇప్పుడు ఈ ఘటన కూడా చేరింది. స్కెచ్‌లను కేంద్రీయ భద్రతా బలగాలు , నిఘా సంస్థలు కూడా ధృవీకరించాయి. ఈ ముగ్గురిలో ఒక్కడు హతుడైనట్లు ప్రకటించారు. మిగతా ఇద్దరిని పట్టుకుంటే దాడి వివరాలు, పాకిస్థాన్ లోగుట్టు తెలిసేందుకు వీలుంటుంది. ఫహల్గామ్ ఇతర ప్రాంతాలలో భద్రతా బలగాలు సోదాలు నిర్వహిస్తున్నాయి. ఈ ప్రాంతంలోనే మరి కొందరు ఉగ్రవాదులు పొంచి ఉన్నట్లు, మరిన్ని దాడులను చేసేందుకు అవకాశం కోసం ఎదురుచూస్తున్నట్లు వెల్లడైంది. ఇప్పుడు లభ్యమైన స్కెచ్‌లు గత ఏడాది చివరిలో హతుడైన లష్కరే ఉగ్రవాది జునాయిడ్ అహ్మద్ భట్ సెల్‌ఫోన్‌లో కన్పించిన ఫోటో ఆధారంగా ఈ స్కెచ్ రూపొందించారు. డిసెంబర్ నుంచి కూడా ఉగ్రవాదులు జట్లు జట్లుగా ఈ ప్రాంతంలోనే సంచరిస్తూ వచ్చినట్లు వెల్లడైంది. ఇప్పుడు వేసవిలో పర్యాటకులు ఎక్కువగా ఉన్న సమయం చూసుకుని , ఈ ప్రాంతంలో దాడికి దిగినట్లు వెల్లడవుతోంది. చుట్టుపక్కల ఉండే అత్యంత దుర్భేధ్యమైన ఫహల్గామ్ కొండలలోనే ఆరుగురు వరకూ ఉగ్రవాదులు ఉన్నట్లు గుర్తించారు. వీరిని వెలుపలికి రప్పించేందుకు బలగాలు రంగంలోకి దిగాయి.

# కాశ్మీర్ హత్యాకాండకు ఖండన: జూపాక శ్రీనివాస్



**అక్షరవేదం/గోదావరిఖని: ఏప్రిల్23:** లష్కరే తోయిబా అనుబంధ సంస్థ "ది రెసిస్టెన్స్ ఫ్రంట్' నిన్న పహెల్గామ్ లో జరిపిన భయంకరమైన ఉగ్రవాద దాడిని భారత కమ్యూనిస్ట్ పార్టీ (మార్క్సిస్ట్-లెనినిస్ట్) మాస్ లైన్ కరీంనగర్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్ తీవ్రంగా ఖండించారు. బుధవారం ఒక ప్రకటనలో జూపాక మాట్లాడుతూ, కాశ్మీర్ ప్రశాంతంగా ఉన్న సమయంలో పర్యాటకులపై జరిగిన దాడిని యావత్తు ప్రపంచం ఖండించాలన్నారు. ఈ దాడిలో ఇద్దరు విదేశీయులు, ఇద్దరు స్థానికులు సహా కనీసం 26 మంది మరణించారు. గాయపడిన వారిలో కొంత మంది పరిస్థితి విషమంగా ఉంది.భారత కమ్యూనిస్టు పార్టీ (ఎం.ఎల్) మాస్ లైన్ మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తోందన్నారు. ఉగ్రవాద దాడిని బహిరంగంగా ఖండించాలన్నారు.

# శ్రీ వైద్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య సేవలు



**అక్షర వేదం/మంథని :** చిన్న ఓదాల గ్రామంలో పటేల్ ఐ కేర్ మంథని వారి సహకారంతో ఉచిత కంటి పరీక్షలు నిర్వహించడం జరిగింది మరియు మెడికవర్ హాస్పిటల్ కరీంనగర్ సౌజన్యంతో గుండె సంబంధం ఈ సీ జీ, బి పి మధుమేహ పరీక్షలు బ్లడ్ షుగర్ , వెయిట్ ( బరువు ) శ్రీ వైద్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో అఫ్తాల్మిక్ ఆఫీసర్ బుద్ధార్తి సతీష్ కుమార్ సహకారంతో మంథని మండలోని చిన్న ఓదాల గ్రామంలో మెగా ఉచిత వైద్య సేవలు నిర్వహించడంజరిగింది ఎడ్ల పద్మ బాపు మాట్లాడుతూ వేసవి కాలంలో 41 డిగ్రీల ఎండలో మా గ్రామలో ఉచిత వైద్య సేవలు అందించాడని అభినందించారు. మరియు వైద్య బృందానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తారు. ఈ కార్యక్రమంలో బుద్ధార్తి సంపత్, దాసరిశ్రీను.డా,చరణ్ ,డా పి.అనీష్ కార్డియాలజీ , మార్కెటింగ్ మేనేజర్ కోట కరుణాకర్ ,కో ఆర్డినేటర్ శ్రీకాంత్ మార్కెటింగ్ ఎక్సిక్యూటివ్ శ్రీనివాస్. మెడికల్ టెక్నిషియన్ బృందం పాల్గొన్నారు.

# హనుమాన్ దేవాలయ నిర్మాణానికి విరాళం అందించిన దుద్దిల్ల శ్రీధర్ బాబు



**అక్షర వేదం/మహా ముత్తారం :** మండలంలోని గండిగామారం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ హనుమాన్ దేవాలయానికి దుద్దిల్ల శ్రీధర్ బాబు 50వేల రూపాయలు విరాళంగా ఇచ్చారు కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పక్కల సడవలి జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు గంట్ల దేవేందర్ రెడ్డి గండి కామారం మాజీ సర్పంచ్ సత్యం గ్రామ శాఖ అధ్యక్షుడు భాస్కర్ నాయకులు రాజు యువజన కాంగ్రెస్ నాయకులు మారుపాక రాజేంద్రప్రసాద్ తదితరులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రగతిలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

**అక్షర వేదం/రాయికల్ ఏప్రిల్:** రాయికల్ పట్టణంలోని ప్రగతి ఉన్నత పాఠశాలలో 2024-25 విద్యా సంవత్సరం ముగింపు వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యూకేజీ విద్యార్థులకు ప్రత్యేకంగా గ్రాడ్యుయేషన్ డే ను ఘనంగా నిర్వహించారు.ముఖ్యంగా యూకేజీ విద్యార్థులు వారి మాటలతో అందరి మనసులను గెలిచాయి. ఈ సందర్భంగా ప్రగతి పాఠశాల ప్రిన్సిపాల్ బాలె శేఖర్ మాట్లాడుతూ, "చిన్నారుల్లో ప్రతిభకు మెరుగైన వేదికను అందించేందుకు మా పాఠశాల ఎల్లప్పుడూ కృషి చేస్తుందని. విద్యతో పాటు సాంస్కృతిక, క్రీడారంగాలలో విద్యార్థులు పాల్గొనడం ఎంతో ముఖ్యమని మేము నమ్ముతాం," అని అన్నారు.ఈ వేడుకలో పాఠశాల ప్రిన్సిపాల్ జయశ్రీ శేఖర్, అకాడమిక్ డైరెక్టర్ నిఖిల్ కుమార్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని బాలబాలికల ప్రతిభను ప్రశంసించారు.చివరగా పాఠశాల తరపున ప్రతిభావంతులైన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు, బహుమతులు అందజేసారు.




# వేసవిలో పిల్లల పట్ల తల్లితండ్రులు జాగ్రత్త వహించాలి: సిఐ ఇంద్ర సేనా రెడ్డి



**అక్షరవేదం/గోదావరిఖని: ఏప్రిల్ 23:** పాఠశాలలకు సెలవులు రావడంతో పిల్లల పట్ల తల్లిదండ్రులు చాలా జాగ్రత్తగా ఉండాలని, పిల్లల పట్ల అప్రమత్తంగా లేకుంటే ప్రమాదాల బారిన పడే అవకాశం ఉందని 1టౌన్ సిఐ ఇంద్రసేనారెడ్డి తల్లితండ్రులకు సూచించారు. నేటి నుండి వేసవి సెలవుల దృష్ట్యా ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో స్కూల్ హెడ్ మాస్టర్ మల్లేశం ఆధ్వర్యంలో బుధవారం విద్యార్థిని విద్యార్థులు, తల్లితండ్రులతో ఏర్పాటు చేసిన సమావేశం లో గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి పాల్గొని మాట్లాడుతూ, తల్లిదండ్రులకు పిల్లల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి పలు సూచనలు చేశారు. పిల్లలను బావులు, చెరువుల్లో ఈత కొట్టేందుకు మీరే స్వయంగా వారికి తోడుగా వెళ్లి ఈత నేర్పించాలి. మైనర్ పిల్లలకు మోటార్‌సైకిల్ నడపమని వారి చేతికి తాళాలు ఇవ్వకండి. మొబైల్ ఫోన్‌లు, ట్యాబ్‌లు వారి చేతికి ఇవ్వకండి. సోషల్ మీడియా వాడకం వలన ప్రమాదంలో పడే అవకాశం ఉంది. తెలియని వారు పంపిన మెసేజ్ లు, ఫోన్ కాల్స్, లింక్ లు ఓపెన్ చేసి సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయే అవకాశం ఉందన్నారు. స్నేహితులతో కలిసి దూరప్రాంతాలకు పంపకండి. స్నేహితుల వలన చేడు అలవాట్ల కు బానిసలుగా మారి భవిష్యత్తు జీవితాలు నాశనం చేసుకొనే అవకాశం ఉందన్నారు. వీలైనంత వరకు పిల్లలను ఇంట్లోనే ఉంచుకుని మన సంప్రదాయాలను నేర్పించాలని సూచించారు. స్కూల్ టీచర్స్, తల్లితండ్రులు పాల్గొన్నారు.

# తీవ్రవాదుల దశ్చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం: రామగుండం ఎమ్మెల్యే

- కేంద్ర హెూంమంత్రి అమిత్ షా వెంటనే రాజీనామా చేయాలని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ డిమాండ్



**అక్షరవేదం/గోదావరిఖని: ఏప్రిల్23:** భారతదేశంలో దేవతలు నడియాడిన ప్రదేశాలుగా అందమైన ఆహ్లాదకరమైన పర్యాటక ప్రదేశాలైన కాశ్మీర్ హిమాలయాలు పహాల్గాంలో పర్యాటకులపై తీవ్రవాదులు దాడి చేసి 26 మందిని బలి తీసుకున్న ఉదంతాన్ని రామగుండం ఎమ్మెల్యే, పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజ్ ఠాకూర్ తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు బుధవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ తీవ్రవాదుల చర్యలు ఖండిస్తూ.. తీవ్రవాదు లను కట్టడి చేయడంలో విఫలమైన దేశ ప్రధాని మోడీ, హెూంమంత్రి అమిత్ షా వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

# ఆక్స్ ఫర్డ్ గ్రామర్ స్కూల్‌లో ఘనంగా ప్రపంచ పుస్తక దినోత్సవం



**హైదరాబాద్, ఏప్రిల్ 23 (అక్షర వేదం) :** నేటి డిజిటల్ యుగంలో పుస్తక పఠనాన్ని అలవాటు చేసుకోవాలని ఆక్స్ ఫర్డ్ గ్రామర్ స్కూల్ చైర్‌పర్సన్ మణికొండ ప్రార్థన అన్నారు. ప్రపంచ పుస్తక దినోత్సవం సందర్భంగా బుధవారం హిమాయత్‌నగర్‌లోని ఆక్స్‌ఫర్డ్ గ్రామర్ స్కూల్ లో 'పుస్తకాల ప్రపంచం' అనే థీమ్‌తో ప్రపంచ పుస్తక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. స్కూల్ ప్రాంగణంలో పుస్తకాల స్టాల్ ఏర్పాటు చేశారు. పాఠశాలను సజీవ గ్రంథాలయంగా మార్చి విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా 8వ తరగతి విద్యార్థులకు రాష్ట్రపతి నిలయంలో జరగనున్న ప్రత్యేక ప్రపంచ పుస్తక దినోత్సవ కార్యక్రమానికి హాజరయ్యే అవకాశం లభించిందన్నారు. ఈ సెషన్ లలో పుస్తక పఠనం యొక్క ప్రాముఖ్యత, పుస్తక పఠనం-డిజిటల్ పఠనం' నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ కట్టా ప్రభాకర్, డీన్ రామ%శీ%జుల, ప్రిన్సిపాల్ రేఖా రావు పాల్గొన్నారు.

# రైల్వే పెండింగ్ పనులను పూర్తి చేయాలి: భువనగిరి ఎంపీ చామల

**అక్షర వేదం/సికింద్రాబాద్ ఏప్రిల్ 23:** రైల్ నిలయంలో సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ నీ మర్యాదపూర్వకంగా కలిసిన భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి, వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య భువనగిరి పార్లమెంట్ పరిధిలోని హైదరాబాద్ నుండి రాయగిరి(యాదగిరిగుట్ట)వరకు ఎంఎంటిఎస్ రైలు కోసం కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలను ఒప్పిస్తానన్నారు. తెలంగాణ తిరుపతి అయినటువంటి యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి దర్శనం కోసం వచ్చే భక్తులకు, ప్రయాణికులకు, కార్మికులకు, ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు.భువనగిరి, ఆలేరు, జనగాం, రామన్నపేటలో, పనులు రైళ్ల రాకపోకల సమయాలు మార్పు , మరియు అండర్ పాస్ బ్రిడ్జ్ నిర్మాణాల కోసం ఇటీవలే పార్లమెంట్లో ప్రస్తావించిన పలు అంశాలు కేంద్ర రైల్వే శాఖ మంత్రి ని కలిసి విషయాలపై సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ తో చర్చించి వెంటనే పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలని కోరారు.



# జమ్మూ కాశ్మీర్లో హిందువులపై దాడికి నిరసనగా రాస్తారోకో, దిష్టిబొమ్మ దగ్ధం



**అక్షర వేదం/పెద్దపల్లి:** మంగళవారం రోజున జమ్మూ కాశ్మీర్ అనంత నాగ్ జిల్లాలో కేవలం హిందువు లే లక్ష్యంగా హిందువులపై జరిగిన ఉగ్రదాడులకు నిరసనగా బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దపల్లి అసెంబ్లీ ఇన్చార్జి దుగ్యాల ప్రదీప్ కుమార్ సూచనల మేరకు పెద్దపల్లి పట్టణ అలాగే రూరల్ మండలం శాఖ ల ఆధ్వర్యంలో బుధవారం రోజున పెద్దపల్లి లోని ఖమ్మం చౌరస్తాలో రాస్తారోకో నిర్వహించి ఉగ్రవాదుల దిష్టిబొమ్మను దగ్ధం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పెంజర్ల రాకేష్ వేల్పుల రమేష్ తంగేడ రాజేశ్వరరావు శిలారపు పర్వతాలు పోల్సాని సంపత్ రావు మేకల శ్రీని వాస్ వల్లే తిరుపతి కావేటి రాజగోపాల్ ఈర్ల శంకర్ రాజన్న పటేల్ ఎర్రోళ్ల శ్రీకాంత్ ఉప్పు కిరణ్ సతీష్ పడాల శ్రీధర్ పూదరి హరీష్ పూరెల్ల రాజేశం చొప్పరి కృష్ణ మధుకర్ కుక్క అంజి శివ సాయి బద్రి దేవేందర్ పటేల్ చే లుకల లింగయ్య మేకల రాజు జే సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# డీహెచ్‌ఎల్ ఎక్స్ ప్రెస్, సాయి లైఫ్ సైన్సెస్ గోగ్రీన్ ప్లస్ భాగస్వామ్యం



**హైదరాబాద్, ఏప్రిల్ 23 (అక్షర వేదం) :** ప్రపంచంలోని ప్రముఖ అంతర్జాతీయ ఎక్స్ ప్రెస్ సర్వీస్ ప్రొవైడర్ అయిన డిహెచ్‌ఎల్ ఎక్స్ ప్రెస్ వారు గ్లోబల్ కాంట్రాక్ట్ రీసెర్చ్, డెవలప్మెంట్ అండ్ మాన్యుఫాక్చరింగ్ ఆర్గనైజేషన్ (సీఆర్ డీఎంఓ) అయిన సాయి లైఫ్ సైన్సెస్ తో డిహెచ్‌ఎల్ వారి ఎమిషన్-లేని షిప్పింగ్ సొల్యూషన్-గోగ్రీన్ ప్లస్(జిజిపి)ను ఉపయోగించడానికి భాగస్వామ్య ఒప్పందం చేసుకున్నట్లు డీహెచ్‌ఎల్ ఎక్స్ ప్రెస్ దక్షిణాసియా సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ఆర్ఎస్ సుబ్రమణియన్, సాయి లైఫ్ సైన్సెస్ సీఎఫ్ఓ శివరామకృష్ణన్ చిత్తోర్ బుధవారం ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ ఈ భాగస్వామ్యం సాయి లైఫ్ సైన్సెస్ ఎస్ఏఎఫ్ ను ఉపయోగించడం ద్వారా దాని అంతర్జాతీయ లాజిస్టిక్ అవసరాల కోసం 90 శాతం వరకు గ్రీన్ హౌస్ వాయు ఉద్గారాలను తగ్గిస్తుందన్నారు. సాయి లైఫ్ సైన్సెస్ 300కు పైగా గ్లోబల్ ఇన్నోవేటర్ ఫార్మా, బయోటెక్ కంపెనీలతో కలిసి ఔషధ ఆవిష్కరణ, అభివృద్ధి, వాణిజ్యీకరణ వేగాన్ని వేగవంతం చేయడానికి పనిచేస్తుందన్నారు. సాయి లైఫ్ సైన్సెస్ తన కీలకమైన అంతర్జాతీయ షిప్పింగ్ మార్గాల్లో గోగ్రీన్ ప్లస్ ను ఉపయోగిస్తుందన్నారు. ఇలా ఇఎస్ జి ప్రాధాన్యతలు, సుస్థిరత రోడ్ మ్యాప్ ను బలోపేతం చేస్తుందన్నారు. ఈ భాగస్వామ్యం స్థిరమైన లాజిస్టిక్స్ పరిష్కారాల ఉపయోగం, కస్టమర్లకు వారి డీకార్బనైజేషన్ ప్రయాణంలో మద్దతు ఇవ్వడానికి డిహెచ్‌ఎల్ ఎక్స్ ప్రెస్ మిషన్ లో మరొక మైలురాయిని సూచిస్తుందన్నారు.

# విలేఖరిని బెదిరించిన కాంగ్రెస్ పార్టీ నేతపై ఫిర్యాదు

- పీఎస్‌లో ఫిర్యాదు చేసిన మేడిపల్లి ప్రెస్ క్లబ్ సభ్యులు



**అక్షర వేదం/మేడ్చల్ మల్కాజ్గిరి, మేడిపల్లి, బోడుప్పల్, ఏప్రిల్ 23:** విధి నిర్వహణలో ఉన్న విలేఖరిని ఫోన్ లో బెదిరింపులకు పాల్పడిన కాంగ్రెస్ నేత దానగాళ్ల యాదగిరి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ మేడిపల్లి ప్రెస్ క్లబ్ సభ్యులు మేడిపల్లి పీఎస్ లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు మేడిపల్లి మండల ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్ అధ్వర్యంలో బాధిత జర్నలిస్టుతో కలిసి మేడిపల్లి సీఐ.గోవింద్ రెడ్డికి లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బాధిత జర్నలిస్టు రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేస్తున్న అంశంపై తాను ఫోటోలు తీస్తుండాగ భూ కబ్జా దారుడైన కాంగ్రెస్ నేత దానగళ్ల యాదగిరి అనే బోడుప్పల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ నేత ఫోన్ లో ఇష్టానుసారంగా దుర్భాషలాడాడని వాపోయాడు. అతను ఫోన్ లో మాట్లాడిన బూతుల ఆడియో రికార్డు లను పోలీసులకు అందించారు. ఈ సందర్భంగా మేడిపల్లి మండల ప్రింట్ మీడియా అధ్యక్ష,కార్యదర్శులు కల్మూరి ఎల్లయ్య, చిర్ర శ్రీధర్ రెడ్డిలు మాట్లాడుతూ జర్నలిస్టులను బూతులు తిట్టిన వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు పాల్గొన్నారు.

# ప్రజల కష్టసుఖాలే ముఖ్యం: కాటారం మాజీ ఎంపిటీసి తోట జనార్దన్



**అక్షర వేదం/కాటారం :** కాటారం మండల కేంద్రంలోని అంగడి బజార్లో గల బోరు మోటర్ ను నూతనంగా బిగించిన మాజీ ఎంపీటీసీ తోట జనార్ధన్ పదవులు ముఖ్యం కాదని, ప్రజల కష్టసుఖాలే ముఖ్యమని మాట్లాడారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తాను ప్రజల మధ్యలో ఉండి పని చేస్తానని అన్నారు. పార్టీలకతీతంగా ప్రజల శ్రేయస్సు ధ్యేయంగా పనిచేస్తున్న విషయాన్ని ప్రజలు గమనించాలని జనార్ధన్ కోరారు. కమ్మరి వాడలో గత కొన్ని రోజుల నుండి బోర్ మోటార్ చెడిపోయి నీరు రాక ఇబ్బంది పడడంతో అక్కడి ప్రజలు మాజీ ఎంపీటీసీ సభ్యులు తోట జనార్ధన్ కు విన్నవించుకోవడంతో ఆయన వెంటనే స్పందించి కొత్త బోర్ మోటార్ ,స్టార్టర్ ఇప్పించారు. ఈ సందర్భంగా ఆ వాడలోని ప్రజలు జనార్ధన్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు దుర్గం తిరుపతి, అక్కపాక మల్లయ్య, ఆనందం, అన్వర్ పాష తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్, కళ్యాణ లక్ష్మి, షాది ముభారక్ చెక్కుల పంపిణీ..

- ప్రభుత్వ సంక్షేమ పథకాలు పేదలకు అందించడమే ప్రభుత్వ ధ్యేయం..
- ప్రభుత్వ ఆసుపత్రులను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలి: పెద్దపల్లి ఎమ్మెల్యే



**అక్షర వేదం/పెద్దపెల్లి:** లిగేడు మండలం,బురహానిమియాపేట,సుల్తాన్ పూర్ గ్రామాలల్లో ఐకేపీ,సింగిల్ విండో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాలను స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించిన పెద్దపల్లి ఎమ్మెల్యే ఎలిగేడు మండలంలోని సుల్తాన్ పూర్ గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం రోజున ఎలిగేడు మండలానికి సంబంధించిన వివిధ గ్రామాలకు చెందిన 24 కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ లబ్దిదారులకు (?24,02,784/-) 24 లక్షల 2 వేల 784 రూపాయల విలువ గల చెక్కులను అలాగే 69 మంది లబ్దిదారులకు ?20,27,500 /- లక్షల విలువ గల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను స్థానిక నాయకులతో కలిసి పంపిణి చేసిన పెద్దపల్లి ఎమ్మెల్యే అంతకు ముందు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న పదోవ తరగతిలో 10 జీపి సాధించిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందించిన ఎమ్మెల్యే,ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదప్రజల వైద్య ఖర్చులకు సీఎం రిలీఫ్ ఫండ్ అనేది తోడ్పాటును అందిస్తుందని పేదల కోసం కడుపునిండా భోజనం చెయ్యాలనే స్వర్గీయ ఎన్టీఆర్ 2 రూ.ప్రవేశపెడితే ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ధనికులతో సమానంగా పేదలు సన్న బియ్యంతో భోజనం చెయ్యాలనే లక్ష్యం తో సన్న బియ్యం పథకాన్ని ప్రవేశపెట్టి దేశానికే ఆదర్శంగా నిలిచామన్నారు.అలాగే తాను గెలిచిన సంవత్సరం కాలంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో పెద్దపల్లి నియోజకవర్గానికి దాదాపు 1000 కోట్ల రూపాయల అభివృద్ధి పనులు మంజూరు చేయడం మన అదృష్టమని,ప్రజల దీవెనలతో గెలిచిన తాను ప్రతిక్షణం ప్రజల సంక్షేమం కోసమే పని చేస్తున్నానని నియోజకవర్గంలో ఎక్కడ అవినీతి లేకుండా పాలన సాగిస్తున్నారని,గత ప్రభుత్వంలో జరిగిన అవినీతి తన సమయంలో ఎక్కడ జరగదని ఉదాహరణ ధాన్యం కటింగ్ లేకుండా కొనుగోలు చేయడం జరిగిందని,ఇసుక మాఫియా మట్టి మాఫీ లేకుండా తాను నిక్కచ్చిగా ప్రజలకు ఫ్రీగా పంపిణీ సాగిస్తున్నానని మనకు ముఖ్యంగా జిల్లా కేంద్రానికి బస్ డిపో మంజూరు అవడం మన ప్రాంతానికి బస్సు సౌకర్యం అన్ని గ్రామాలకు కలుగుతుందని ఆయన పేర్కొన్నారు.రైతుల పంటపొలాలకు చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించడం జరిగిందాన్ని అలాగే సంవత్సరం కాలంలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మన నియోజకవర్గానికి ఎనలేని అభివృద్ధి పనులు మంజూరు చేసినారని రానున్న కాలంలో గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తానని ప్రజలు సైతం తన వెంట ఉన్నంతకాలం తాను నిజాయితీగా పాలన సాగిస్తానని,ఈ సందర్భంగా పేర్కొన్నారు.అనంతరం సుల్తాన్ పూర్ గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన ఎమ్మెల్యే విజయరమణ రావు.ఎలిగేడు మండలంలోని సుల్తాన్ పూర్ గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో మరియు ప్రాథమిక పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల పథకం ద్వారాఎ.ఎ.పి నిధులు,స్పెషల్ ఫండ్స్ ద్వారా నూతన వంట గది,మరుగుదొడ్లు,ప్రహరీ గోడలు,ఇతర పనులకు ?43,00,000/- లక్షల రూపాయల నిధులతో బుధవారం రోజున పలు అభివృద్ధి కార్యక్రమాలను స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించిన పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు.అనంతరం పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు తానే స్వయంగా భోజనాన్ని వడ్డించిన ఎమ్మెల్యే విజయరమణ రావు.ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ బషీర్,ఎంపీడీఓ భాస్కర్ రావు,డిఈ దేవందర్,ఏఈ రవీందర్,ఏపీఎం సుధాకర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సమా రాజశ్వర్ రెడ్డి,మాజీ సర్పంచులు,అర్షణపల్లి వెంకటేశ్వర్ రావు,కొండా తిరుపతి గౌడ్,దుగ్యాల సంతోష్ రావు,గోపు విజయ భాస్కర్ రెడ్డి,థాంపర్తి వెంకిటేశ్వర్ రావు,బూర్ల సత్యనారాయణ,నరహరి సుధాకర్ రెడ్డి, పుల్ల రావు,పర్శరాములు,సంపత్ రావు, వెంకన్న,రాజిరెడ్డి,దేవరాజు,అమ్ముల రమేష్, ఎంపీటీసీలు,కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు,మాజీ ప్రజా ప్రతినిధులు,లబ్ధిదారులు,తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే గేట్ తో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్య పట్ల ఎంపీ గడ్డం వంశీకృష్ణకు వినతి పత్రం అందించిన దబ్బెట భానుచందర్....



**అక్షర వేదం/పెద్దపల్లి:** ఫెర్టిలైజర్ సిటీ: గౌతమి నగర్ ఆర్ఎస్ఎల్ మధ్యలో ఉన్న రైల్వే ట్రాక్ గేటు.. అటు,ఇటు వైపుగా వెళుతున్న వాహనదారులకు ఆటంకంగా మారింది, ఈ రైల్వే ట్రాక్ పై ఆర్ఎఫ్సిఎల్ యూరియా రవాణా చేసే రైళ్లు, సింగరేణి బొగ్గును ఎన్టిపిసితో పాటు వివిధ ప్రాంతాలకు తరలించే రైళ్లు వెళ్లడం వల్ల ఇక్కడి రైల్వే గేటు ఇబ్బందులకు గురిచేస్తుంది చైతన్యపురి కాలనీ, ఎల్కలపల్లిగేటు, లక్ష్మీపురం, 8ఇంక్లైన్ కాలనీ, సెంటినరికాలనీ, కమాన్పూర్ తో పాటు ఎల్కలపల్లి, గుంటూరుపల్లి, రొంపి కుంట, సబ్బితం వరకు ఉన్న గ్రామాల ప్రజలు, అలాగే సింగరేణి ఉద్యోగులు, కాంట్రాక్ట్ కార్మికులు నిత్యం వందలాది మంది సింగరేణి డ్యూటీలకు వెళ్లవారే ఉన్నారు. రాకపోకలతో నిత్యం రద్దీగా ఉండే ఈ దారిలో ఆసుపత్రికి వెళ్దాం అన్నా, నిత్యం గేటు పడడం వల్ల అత్యవసర సమయంలో అంబులెన్స్ కూడా వెళ్లలేని పరిస్థితిని ప్రజలు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యపై ఆర్ఎఫ్ సిఎల్, ఎన్టిపిసి, సింగరేణి, దక్షిణ మధ్య రైల్వే అధికారులతో మాట్లాడి ఇక్కడ ఫ్లైఓవర్ బ్రిడ్జి ఏర్పాటు చేయాలని, అప్పటివరకు ఈ రైల్వే లైన్లో ఇప్పటికే ఉన్నటువంటి వర్షం నీరు వెళ్లేందుకు నిర్మించిన డ్రైనేజ్ బ్రిడ్జిలలో ఒక దానిని అండర్ గ్రౌండ్ దారికి ఉపయోగించేలా చేసి, ఈ దారిలో ప్రయాణిస్తున్న దాదాపు 20 గ్రామాల ప్రజలతో పాటు సింగరేణి, ఆర్ఎఫ్ సిఎల్, ఎన్టిపిసి కార్మికులు నిత్యం ఎదుర్కొంటున్న ఈ రైల్వే గేట్ ప్రధాన సమస్యకు పరిష్కార మార్గం చూపించాలని, దబ్బెట భానుచందర్ వినతి పత్రంలో కోరడం జరిగింది, ఇందుకు ఎంపీ వంశీ కృష్ణ సానుకూలంగా స్పందించడం జరిగింది.

# హనుమాన్ దేవాలయ నిర్మాణానికి విరాళం అందించిన దుద్దిల్ల శ్రీధర్ బాబు



**అక్షర వేదం/మహా ముత్తారం :** మండలంలోని గండిగామారం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ హనుమాన్ దేవాలయానికి దుద్దిల్ల శ్రీధర్ బాబు 50వేల రూపాయలు విరాళంగా ఇచ్చారు కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పక్కల సడవలి జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు గంట్ల దేవేందర్ రెడ్డి గండి కామారం మాజీ సర్పంచ్ సత్యం గ్రామ శాఖ అధ్యక్షుడు భాస్కర్ నాయకులు రాజు యువజన కాంగ్రెస్ నాయకులు మారుపాక రాజేంద్రప్రసాద్ తదితరులు తదితరులు పాల్గొన్నారు.

# కాశ్మీర్‌లో పర్యాటకులపై ఉగ్రవాదుల దాడిని ఖండిస్తున్నాం...

- టూరిస్టులకు రక్షణ కల్పించి స్వస్థలాలకు వెంటనే చేర్చాలి
- బాధితులకు నష్టపరిహారం చెల్లించాలి: యంఏ.ఖాదర్ పాష...



**అక్షర వేదం/వనపర్తి :** కాశ్మీర్ పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన దాడిని తెలంగాణ జన సమితి వనపర్తి జిల్లా అధ్యక్షులు య0ఏ ఖాదర్ పాష. తీవ్రంగా ఖండించారు.బుధవారం రోజు ఆయన నివాసంలో పత్రిక సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాశ్మీర్ ఉగ్రవాదుల దాడిని పిరికిపందల చర్యగా అభివర్ణిస్తూ కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. చనిపోయిన వారికి, గాయాలైన వారికి ప్రభుత్వం అండగా ఉండి నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే కాశ్మీర్లో చిక్కుకుపోయిన టూరిస్టులందరినీ వెంటనే తమ తమ స్వస్థలాలకు చేర్చాల్సిన బాధ్యత ప్రభుత్వాన్ని దేనిని ఆయన అన్నారు. తెలంగాణ ప్రాంతానికి చెందిన సుమారు 500 మంది కాశ్మీర్లో ఉన్నారని వారిని వెంటనే హైదరాబాద్ తీసుకురావాల్సిన బాధ్యత కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి . బండి సంజయ్ చర్యలు తీసుకోవాలని ఖాదర్ పాష పేర్కొన్నారు.. హెూటలలో బిక్కుబిక్కుమంటూ ఉన్న ప్రయాణికులను ప్రత్యేక విమానాలలో తరలించాలని విజ్ఞప్తి చేశారు. నగరవ్యాప్తంగా కాశ్మీర్లో చనిపోయిన కుటుంబాలకు సంఘీభావం తెలుపుతూవారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు.

# పెద్దపెల్లి జిల్లా స్థాయిలో ఎఫ్.ఎల్.ఎన్ చాంపియన్షిప్ స్కూల్ అవార్డుకు ఎంపికైన, గోలివాడప్రాథమిక ఉన్నత పాఠశాల....



**అక్షర వేదం/అంతర్గాం, రామగుండం:ఏప్రిల్ 23:** అంతర్గాం మండలం గోలివడా గ్రామనికి చెందిన మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాల గోలివాడ పెద్దపెల్లి జిల్లా స్థాయిలో ఎఫ్. ఎల్.ఎన్ చాంపియన్షిప్ స్కూల్ అవార్డుకు ఎంపిక కావడం జరిగింది .ఈ అవార్డు పెద్దపెల్లి జిల్లా విద్యాశాఖ అధికారిని డి. మాధవి చేతుల మీదుగా ప్రధానోపాధ్యాయులు జొన్నల రవీందర్ కలెక్టరేట్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఈ అవార్డును తీసుకోవడం జరిగింది.ఈ సందర్బంగా పాఠశాల ప్రధానోపద్యాయులు మాట్లాడుతు, ఎఫ్ ఎల్.ఎన్ అనగా జిల్లా స్థాయిలోని పాఠశాలల్లో విద్యార్థులు తెలుగు, ఆంగ్లము ధారాళంగా చదవడం, గణిత చతుర్విధ ప్రక్రియలు ప్రతి విద్యార్థి సులభంగా చేయడం లాంటి ప్రక్రియలను జిల్లాస్థాయిలో టెస్ట్ లు నిర్వహించి, విద్యార్థుల సామర్థ్యాలను జిల్లా స్థాయిలోని ఆర్పీలు పరీక్షించి జిల్లాస్థాయిలో ఎంపిక చేయడం జరిగింది. ఈ.ఎఫ్.ఎల్.ఎన్ చాంపియన్షిప్ అవార్డుకు ఎంపిక అయినందుకు మండల విద్యాధికారి కె.ఏకాంబరం, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు జనగామ శారద, ఏ.జయప్రద, కె.కవితా దేవి, హర్షం వ్యక్తం చేశారని పాఠశాల ప్రధానోపద్యాయులు తెలిపారు.

# ఇంటర్మీడియట్‌లో 995 మార్కులతో స్టేట్ 1 ర్యాంకు సాధించిన చరిత

- వనపర్తి కీర్తిని పెంచిన విద్యార్థినికి ఘన సన్మానం చేసిన అఖిలపక్ష ఐక్యవేదిక




**అక్షర వేదం/వనపర్తి:** వనపర్తి పట్టణంలోజాగృతి కాలేజీలో చదువుతున్న పెబ్బేరు మండలం నాగరాజు కుమార్తె ఎం. చరిత 995/1000 మార్కులు తెచ్చుకొని, రాష్ట్రంలో పేరు పొందిన కార్పొరేట్ కాలేజీ లు సాధించని మార్కులను 995 సాధించి ,స్టేట్ ర్యాంకు తెచ్చుకుని వారికి రాని మార్కులను వనపర్తి విద్యార్థిని సాధించిదని, ఇంకా పెద్ద కార్పొరేట్ కాలేజీలు తెచ్చుకోలేని మార్కులు వనపర్తి పట్టణంలో ఈ విద్యార్థిని అందరికీ ఆదర్శమని, ఈమె మా వనపర్తి దక్కిన వరం అని, మిగతా కాలేజీలు కూడా మంచి మార్కులు సాధించాయని వారందరికీ కూడా సన్మానం చేయడం జరుగుతుందని, రానున్న రోజులలో విద్యార్థులు మరిన్ని ర్యాంకులు సాధించి వనపర్తి కాదు విద్యాపర్తి అని నిరూపించాలని సతీష్ యాదవ్ తెలిపారు. ఘనంగా సన్మానించిన ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్. ఈ కార్యక్రమంలో జాగృతి కళాశాల ప్రిన్సిపాల్, మేనేజ్మెంట్ వినోద్, శ్యామ్, భాస్కర్, సత్యనారాయణ, అఖిలపక్ష ఐక్యవేదిక నాయకులు సతీష్ యాదవ్, వెంకటేశ్వర్లు, కొత్త గొల్ల శంకర్, గౌనికాడి యాదయ్య, బొడ్డుపల్లి సతీష్, శివకుమార్, పుట్టపాక బాలు, పాషా తదితరులు పాల్గొన్నారు.

# పహల్గాం ఘటనకు.. కన్నీటి నివాళులు ..!

- కొవ్వొత్తులతో ర్యాలీ
- పర్యాటకులపై ముష్కరుల ఉగ్ర దాడిని ఖండిస్తున్నాం..





**అక్షర వేదం/రాయికల్ ఏప్రిల్ 23:** రాయికల్ పట్టణంలోని బస్టాండ్ లో పహెల్గాం దాడిలో అమరులైన యాత్రికులకు పార్టీలకు అతీతంగా కొవ్వొత్తులతో నివాళులర్పించారు. అనంతరం బస్టాండ్ నుండి గాంధీ విగ్రహం వరకు బారతమాతకు జై అంటు...ఉగ్రవాదానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించి మనవహరంగా ఏర్పడ్డారు.కుల,మత ప్రాంతం బేధం లేకుండా అన్నదమ్ముళ్ల కలిసి మెలుగుతున్న భారతదేశంలో మతం పేరుతో మరణ హెూమం సృష్టించాలనుకోవడం అవివేకం . సామాన్యులను చుట్టుముట్టి ఆటావికంగా హత్య చేసి గెలిచామనుకోవడం అసమర్థుల చర్య అక్కడ ఆగిన ఊపిరి ప్రతి భారతీయుల్లోని ఉద్రేకం రగిల్చింది.జమ్ము కాశ్మీర్ లోని అనంత్నాగ్ జిల్లా పహల్గాంలోని బైసరన్ లోయలో పర్యాటకులపై పాకిస్తాన్ ముష్కరుల ఉగ్రవాదులు తుపాకులతో విచక్షణారహితంగా దాడి చేయడాన్ని రాయికల్ పట్టణంలో బుధవారం స్థానిక అంగడి బజార్ నుండి గాంధీ చౌక్ వరకు పట్టణ ప్రజా ప్రతినిధులు కొవ్వొత్తులతో ర్యాలీ చేపట్టారు.


# బడిబాట కరపత్రం ఆవిష్కరణ



**అక్షర వేదం/రాయికల్ ఏప్రిల్23:** రాయికల్ మండలం మైతాపూర్ ప్రాథమిక పాఠశాల ముందస్తు బడిబాట కరపత్రమును జగిత్యాల జిల్లా విద్యాధికారి రాము ఆవిష్కరించారు. విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలోని చేర్పించి, ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయాలి అని అన్నారు.యం ఎస్ బడి డాట్ కం వారు మైతాపూర్ ప్రాథమిక పాఠశాలకు 1000 ప్రతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో సెక్టోరల్ ఆఫీసర్ రాజేష్ , అనుపమ, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ , ఉపాధ్యాయులు జ్యోతి, మహేష్, జయంత్ కుమార్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# తీవ్ర కాలేయ జబ్బున్న సింగరేణి కార్మికులకు సగం జీతంతో ప్రత్యేక సెలవు

- ఉత్తర్వులు జారీ చేసిన సింగరేణి యాజమాన్యం - గతంలో ఉన్న ఏడు వ్యాధులకు అదనంగా కాలేయ వ్యాధి చేరిక



(A Government Company)
IR Wing, Corporate Personnel Department

Ref.No.CRP/PER/IR/W/642/NCWA-XI/ 512 Dt. 23 .04.2025

CIRCULAR

All Mines & Departments

Sub:- Grant of Special Leave to the employees suffering from chronic diseases – Inclusion of Liver Cirrhosis as additional disease under Clause 6.5.2 of NCWA-XI - Reg.

Ref:- 1) Lr.No.CIL/C-5B/JBCCI-XI/I.I.No.6/118, dt.08.12.2023.
2) Circular No.CRP/PER/IR/W/642/NCWA-XI/41, dt.08.01.2024.
3) Office Memo.No.CIL/C-5B/JBCCI-XI/Std.Committee/016, dt.19.03.2025.

It is to inform that GM(MP&IR), CIL & Coordinator, JBCCI-XI, vide Office Memorandum cited at ref.3 informed that in terms of the decision taken in 4th meeting of Standardization Committee of JBCCI-XI held on 09.12.2024 at Raipur, **Liver Cirrhosis** is included in the list of diseases under Clause 6.5.2 of NCWA-XI for grant of Special Leave to Non-Executive Cadre employees.

Accordingly, Non-Executive cadre employees suffering from following diseases shall be granted special leave at 50% of emoluments (ie. Basic Pay+VDA+SDA) till they are declared "fit" by the Company's Medical Board or any other hospital to which the cases may be referred for treatment by the Management duly vetted by the Company Medical Board and it was requested to implement the above provision prospectively:

| | |
|---|---|
| 1. Heart disease | 5. Renal diseases |
| 2. TB | 6. H.I.V. |
| 3. Cancer | 7. Brain disease/disorder |
| 4. Leprosy & Paralysis | 8. Liver Cirrhosis |

In view of the above, it has been approved by the Competent Authority to implement the above decision in SCCL also and to include "Liver Cirrhosis" in the list of diseases for sanction of Special Leave as per the guidelines communicated vide circular cited at ref.2, with prospective effect ie. from the date of issue of this circular.

Action may please be taken accordingly.

GM (Personnel)/IR & PM

Copy to:
All Directors
ED(CM) ED/STPP
GM(CDN) All Area GMs GM(F&A) GM F&A(IA) GM(P)(Welfare)
CMO
ACMO/Dy.CMO : AH-BHPL/RGM/RKP.
PM/ERP
DGM(P), SAP HR-PYP
All Area Personnel Department Heads & In-charges, AEPATB Cells
All Area F&A Heads All Regional Internal Audit Department Heads
President/General Secretary, SCWU(AITUC), Recognised Union.
Secretary General, SCMLU(INTUC), Representative status union.

**అక్షర వేదం/పెద్దపెల్లి:** సింగరేణి భవన్ తీవ్ర కాలేయ వ్యాధి (లివర్ సిరోసిస్) బారిన పడిన సింగరేణి కార్మికులకు 50 శాతం వేతనంతో ప్రత్యేక సెలవు మంజూరు చేయనున్నట్లు సింగరేణి యాజమాన్యం ఉత్తర్వులు జారీ చేసింది.ఇప్పటి వరకు ఈ వెసులుబాటును ఏడు తీవ్ర వ్యాధులకు మాత్రమే వర్తింప చేస్తున్నారు.గుండె జబ్బు,క్షయ,క్యాన్సర్,కుష్టు,పక్షవాతం,మూత్ర కోశ వ్యాధులు,ఎయిడ్స్,మెదడు వ్యాధులుకు ఈ స్పెషల్ లీవ్ ఇస్తున్నారు. కాగా ఇటీవల కోల్ ఇండియా స్థాయిలో జరిగిన ఎన్సీడబ్ల్యూఏ 11వ వేతన ఒప్పందంలో లివర్ సిరోసిస్ (తీవ్ర కాలేయ వ్యాధి) బాధితులకు కూడా స్పెషల్ లీవ్ వర్తింపచేయాలని నిర్ణయించడంతో సింగరేణి యాజమాన్యం ఈ మేరకు నిర్ణయం తీసుకుంది.తీవ్ర కాలేయ వ్యాధికి గురైన కార్మికునికి స్పెషల్ లీవు మంజూరు చేయవచ్చని,వ్యాధి నయమై,విధులకు ఫిట్ అయ్యేంతవరకు అతనికి 50 శాతం వేతన మొత్తం (బేసిక్ పే,వీడిఏ,ఎస్ డి ఏ లో 50 శాతం) చెల్లించవచ్చని సర్క్యులర్ లో పేర్కొన్నారు.సంస్థ ఛైర్మన్,ఎండీ ఎన్.బలరామ్ ఆదేశం మేరకు జీఎం పర్సనల్ (ఐ.ఆర్ %డ% పియం) ఏప్రిల్ 23న ఈ సర్క్యులర్ ను జారీ చేశారు.

# ఉగ్రవాదానికి వ్యతిరేకంగా మేము ఐక్యంగా నిలుస్తాము

- కేటిదొడ్డి మండల బిఆర్ఎస్ నాయకులు గాజుల కృష్ణ రెడ్డి. కొవ్వొత్తుల నివాళి



**అక్షర వేదం/గద్వాల/కేటిదొడ్డి:** పహల్గామ్ దాడి బాధితులకు న్యాయం చేయాలని కోరుతూ, జోగులాంబ గద్వాల జిల్లా కేటిదొడ్డి మండలంలో కొవ్వొత్తుల మార్చ్‌కు నాయకత్వం వహించారు. టిఆర్ఎస్ నాయకులు గాజుల కృష్ణరెడ్డి.ప్రతిఘటన,ఐక్యత, బిఆర్ఎస్ నాయకులు.పహల్గామ్ అమరవీరుల జ్ఞాపకార్థం కొవ్వొత్తుల నివాళి.కార్యకర్తల సమావేశానికి ముందుగా,బిఆర్ఎస్ నాయకులు అంబేద్కర్ విగ్రహం వరకు గంభీరమైన కొవ్వొత్తుల మార్చ్‌కు నాయకత్వం వహించారు,ఇటీవలి పహల్గామ్ ఉగ్రవాద దాడిలో మరణించిన వారికి నివాళులు అర్పించారు.తోటి బిఆర్ఎస్ నాయకులు మరియు మద్దతుదారులతో కలిసి,పహల్గామ్ దాడి బాధితులకు న్యాయం చేయాలని,ఖండిస్తున్నాము.మేము ప్రతిఘటిస్తున్నాము. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ఐక్యంగా నిలుస్తాము. అని తెలియజేశారు.గాజుల కృష్ణారెడ్డి నేతృత్వంలో జరిగిన ఈ కవాతు సంఘీభావం,ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ప్రతిఘటన మరియు న్యాయం కోసం అని పిలుపునిచ్చారు.

# పనులు పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను నియమించాలి



**అక్షర వేదం/కాళేశ్వరం :** దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ అధికారులను, కాంట్రాక్టర్లు ను ఆదేశించారు.పనులు పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను నియమించాలని, పనులను క్యాజువల్ గ తీసుకోవద్దు సీరియస్ గా తీసుకుని పూర్తి చేయాలని. బుధవారం కాళేశ్వరం వద్ద సరస్వతి పుష్కర పనులను సంగీత నాటక అకాడమీ ఛైర్మన్ అలేఖ్య పుంజాల, దేవాదాయ శాఖ కమిషనర్ శ్రీధర్, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పనులను త్వరగ పూర్తి చేయాలని ఆదేశించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, దేవాదాయ శాఖ ఆర్జేసి రామకృష్ణ రావు, విద్యుత్తు శాఖ ఎస్ ఈ మల్చూర్ నాయక్, ఇరిగేషన్ ఎస్ఈ సత్యనారాయణ, డిపిఓ నారాయణ రావు, జిల్లా వైద్యాధికారి డా మధుసూదన్, దేవాదాయ శాఖ ఈఈ కనక దుర్గా ప్రసాద్, పీఆర్ ఈఈ వెంకటేశ్వర్లు, ఆర్ డబ్ల్యూ ఎస్ ఈ ఈ నిర్మల, ఇరిగేషన్ ఈఈ తిరుపతి రావు, ధార్మిక అడ్వైజర్ గోవింద రాజు, ఇతర జిల్లా అధికారులతో కలసి విఐపి ఘాట్, సరస్వతి మాత విగ్రహం ఏర్పాటు, 100 గదుల సత్రం పనులు పరిశీలించారు. అనంతరం ఈఓ కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో శాఖల వారిగా చేపట్టున పనుల ప్రగతిని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పరిశీలించారు. ఈ సందర్భంగా పనులు పూర్తి చేయుటపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా, మాట్లాడుతూ రానున్న 10 రోజులు చాలా ముఖ్యమని తెలిపారు. ప్రతి రోజు పనులలో ప్రగతి రావాలని ఆదేశించారు. ప్రతి రోజు పనులు వాట్సప్ గ్రూపులో పోస్ట్ చేయాలని సూచించారు.సరస్వతి విగ్రహం ఏర్పాటు మే మొదటి వారం వరకు పూర్తి చేయాలని దేవస్థానం ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. సమయం సమీపిస్తున్నదని పనుల్లో వేగం పెంచాలని, రేయింబవళ్లు పనులు జరిగితే తప్ప పనులు పూర్తి కావని, ఆశించిన స్థాయిలో వేగంగా పనులు జరగడం లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. మే మొదటి వారం వరకు 7 హారతి ప్లాట్ ఫార్మ్ కుడా పూర్తి చేయాలని తెలిపారు. ఘాట్, సరస్వతి విగ్రహం, సత్రం పనులు, సాంస్కృతిక కార్యక్రమాలు తదితర పనులు పర్యవేక్షణకు జిల్లా అధికారులను ప్రత్యేక పర్యవేక్షణ తీసుకోవాలని ఆదేశించారు. మే 10 వరకు అన్ని పనులు పూర్తి కావాలని, ఇంజినీరింగ్ అధికారులు పనులు పూర్తి చేయుటకు టైం షెడ్యూల్ ప్రకారం పూర్తి చేయాలని ఆదేశించారు. ఎంతో ప్రతిష్టాత్మకమైన కార్యక్రమమని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో విజయవంతం చేయాలని అన్నారు. విఐపి ఘాట్ వద్ద శాశ్వత మరుగుదొడ్లు, షవర్స్, భక్తులు బట్టలు మార్చుకునే గదులు 12 వ తేది వరకు ఫుల్ షేప్ లో పూర్తి చేయాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. భక్తులు నది వరకు వెళ్ళడానికి అనువుగా అప్రోచ్ రోడ్డు నిర్మించాలని, వేసవి దృష్ట్యా నదిలోకి భక్తులు వెళ్ళడానికి సౌకర్యవంతమగ ఉండాలని క్వయర్ మాట్ ఏర్పాటు చేయుటలో అవగాహన లేకుండా ఎందుకు చెప్తున్నారని పీఆర్ ఈఈపై జిల్లా కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. విఐపి ఘాట్ వద్ద అదనంగా తాత్కాలిక మరుగుదొడ్లు నిర్మాణం చేపట్టాలని ఆర్ డబ్ల్యూఎస్ ఈఈకి సూచించారు. సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ తరలించడానికి 4 వాహనాలు సిద్ధంగా ఉంచాలని, గోతిలో సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ వేసి పూడ్చాలని సూచించారు. విఐపి ఘాట్ వద్ద లైటింగ్ పనులు 10వ తేదీ వరకు పూర్తి చేయాలని అన్నారు. విఐపి ఘాట్ వద్ద 100 కెవి సబ్ స్టేషన్ ఏర్పాటుతో పాటు 125 కెవి జనరేటర్ సిద్ధంగా ఉంచాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. విఐపి ఘాట్ వద్ద సూచన చేసిన ప్రకారం మొక్కలు నాటాలని మే 10 వరకు పూర్తి చేయాలని దేవస్థానం అధికారులను ఆదేశించారు. ఘాట్ పైన చలువ పందిళ్లు వేయాలని సూచించారు. ఏదేని సమస్య ఉంటే తెలియచేయాలని, చెప్పకుండా మీలోనే దాచుకుంటే ఎలా చెప్పండి, సమస్య అలానే ఉంటుంది భక్తులు ఇబ్బందులు పడతారు, అందుకే సీరియస్ గా తీసుకోవాలని సూచించారు.

# జమ్మూకాశ్మీర్ ఉగ్ర దాడులు బీజేపీ ప్రభుత్వ వైఫల్యమే

- పహల్గామ్ విధ్వంసకర ఉగ్రవాద దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం
- శాంతి భద్రతలను అందించడంలో ఘోరంగా విఫలమైన మోడీ
- ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్

**హైదరాబాద్, ఏప్రిల్ 23 (అక్షర వేదం) :** పహల్గామ్‌లోని బైసరన్‌లో నిరాయుధులైన పర్యాటకులను లక్ష్యంగా జరిగిన భయంకరమైన ఉగ్రవాద దాడిని ఆమ్ ఆద్మీ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని ఆప్ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ తెలిపారు. జమ్మూకాశ్మీర్ లో ఉగ్ర దాడులు జరగడానికి కేంద్ర బీజేపీ ప్రభుత్వ వైఫల్యమే కారణమని అయన ఆరోపించారు. పహల్గామ్ ఉగ్రదాడిని ఖండిస్తూ నిరసన ప్రదర్శనలు దేశవ్యాప్తంగా నిర్వహించాలని ఆప్ కేంద్ర కమిటీ పిలుపు మేరకు ఆప్ తెలంగాణ కమిటీ ట్యాంక్ బండ్ అంబెడ్కర్ విగ్రహం వద్ద బుధవారం ప్రదర్శన నిర్వహించింది. ఈ సందర్బంగా ఆప్ శ్రేణులు కొవ్వత్తులు వెలిగించి పహల్గామ్ ఉగ్రదాడి మృతులకు అర్పించి ఉగ్రవాదం నశించాలి, శాంతిని కాపాడాలని పెద్దఎత్తున నినాదాలు చేసారు. ఈ సందర్బంగా డాక్టర్ దిడ్డి సుధాకర్ మాట్లాడుతూ జమ్మూకాశ్మీర్‌లో 'పూర్తి సాధారణ స్థితి' గురించి బిజెపి పదేపదే వాదించడం బూటకమని నిన్నటి ఉగ్రవాదుల దాడులతో తేటతెల్లమైందని అన్నారు. మోదీ ప్రభుత్వం దూకుడుగా వ్యవహరిస్తూ దేశంలో ప్రజాస్వామ్య స్వరాలను అణచివేయడం తప్ప, శాంతి భద్రతలను అందించడంలో ఘోరంగా విఫలమైందని దుయ్యబట్టారు. జమ్మూకాశ్మీర్‌లో ఉగ్రదాడులు నిరంతరాయంగా కొనసాగుతున్నాయని, పౌరులు, నివాసితులు, వలస కార్మికులు, ఇప్పుడు పర్యాటకులపై దాడులు ఆందోళనకరంగా పెరుగుతున్నాయని అన్నారు. ఇది కేంద్ర నిఘా వర్గాల వైఫల్యమేనని, భారతదేశ జాతీయ భద్రత 'అత్యున్నతమైనది' కాబట్టి దిద్దుబాటు చర్యలు వెంటనే చేపట్టాలని అయన కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. బీజేపీ తన రాజకీయ లాభం కోసం ఈ విషాద సంఘటనను సాకుగా ఉపయోగించుకునే ఏమైనా చేస్తే తిప్పికొడతామని అయన హెచ్చరించారు. పహల్గామ్ బాధితులకు ఆప్ ప్రగాఢ సానుభూతిని, వారి కుటుంబాలకు సంఘీభావం తెలియజేస్తున్నామని డాక్టర్ దిడ్డి సుధాకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆప్ నేతలు జావీద్ షరీఫ్, సుధారాణి, డా.లక్ష్య నాయుడు, కొడంగల్ శ్రీనివాస్, మౌనిక, షాబాజ్ తదితరులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ ఆశయాలకు కాంగ్రెస్ పార్టీ వెన్నుపోటు

- ఆయనకు నిజమైన వారసుడు నరేంద్ర మోడీ....
- భారతరత్న ఇవ్వాలని సిఫారసు చేసింది బిజెపియే.
- విదేశీ బానిస పార్టీలకు అంబేద్కర్ పేరైతే అర్హత లేదు.
- దళిత మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు శ్రీధర్, మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి.



**అక్షర వేదం/పెద్దపల్లి:** ప్రత్యక్ష ఎన్నికల్లో రెండుసార్లు అంబేద్కర్ ను ఓడించి, ఆయనను అనేక అవమానాలకు గురిచేసిన విదేశీ బానిసత్వాన్ని పు నికి పుచ్చుకున్న కాంగ్రెస్ పార్టీకి అంబేద్కర్ పేరు ఎత్తే అర్హత లేదని భారతీయ జనతా పార్టీ దళిత మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండేటి శ్రీధర్, పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి లు అన్నారు.రాజ్యాంగ అవగాహన సదస్సులో భాగంగా పెద్దపల్లి మున్సిపల్ పరిధిలోని రంగంపల్లిలోని సాయి గార్డెన్ లో బుధవారం రోజున అంబేద్కర్ జయంతి ఉత్సవ జిల్లా కన్వీనర్ పల్లె సదానందం ఆధ్వర్యంలో పల్లె సదానందం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న ఇరువురు మాట్లాడుతూ,రాజ్యాంగబద్ధంగా పరిపాలన సాగిస్తున్న ఏకైక పార్టీగా బిజెపి చరిత్ర సృష్టించిందని పేర్కొన్నారు.అంబేద్కర్ వ్యక్తిత్వాన్ని ప్రపంచానికి చాటేలా పార్ల మెంటు లో ఆయన చిత్రపటాన్ని ఏర్పాటు చేయడం, పంచు తీర్థ పేరుతో పర్యాటక స్థలాలను నిర్మించడం వంటి స్మృతి వనాలను నెలకొల్పడం వంటి అద్భుతమైన పనులు ప్రధాని నరేంద్ర మోడీ చేతిలో రూపుదిద్దుకున్నాయని తెలిపారు, కాంగ్రెస్ పార్టీ పాలనలో రాజ్యాంగానికి తూట్లు పొడిచి, సొంత అజెండాను అమలు చేసి, రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడిందని తెలిపారు.ప్రస్తుతం అదే పార్టీకి చెందిన రాహుల్ గాంధీ రాజ్యాంగాన్ని కాపాడాలంటూ నోటు పుస్తకాన్ని చూపిస్తూ ఆందోళన చేపట్టడం సిగ్గుచేటు అని ఎద్దేవా చేశారు. తమ ఇంటి పనిమనిషిని అంబేద్కర్ పై పోటీకి దించి ఓడించిన నీచపు ఘనతను కాంగ్రెస్ పార్టీ మూటగట్టుకుందని మండిపడ్డారు. అంబేద్కర్ కు నిజమైన వారసుడిగా నరేంద్ర మోడీ పేరు సుస్థిరం చేసుకుంటున్నారని స్పష్టం చేశారు. అంబేద్కర్ కు భారతరత్న ఇవ్వాలని లోకసభలో సిఫారసు చేసిన బిజెపిపై విషం చిమ్మడం కాంగ్రెస్ కు అలవాటైందని దుయ్యబట్టారు. పశ్చిమ బెంగాల్లో రాజ్యాంగం పై దాడి జరుగుతుంటే దళితులు గిరిజనుల మానప్రాణాలను జిహాదీ ముస్లింలు దోచుకుంటుంటే పల్లెత్తు మాట మాట్లాడని రాహుల్ గాంధీ రాజ్యాంగ పరిరక్షణ గురించి మాట్లాడటం దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు.దళితుల పట్ల అంబేద్కర్ పట్ల కాంగ్రెస్ పార్టీ నిజస్వరూపం బయట పడుతోందని త్వరలోనే ఆ పార్టీకి సమాధి కట్టడం ఖాయమని ఇరువురు విమర్శించారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు కర్రి సంజీవరెడ్డి కంకణాల జ్యోతి బస్సు మచ్చ విశ్వాస్ మిట్టపల్లి సతీష్ అంబేద్కర్ సంఘం అధ్యక్షులు మామిడిపల్లి బాపయ్య ఎమ్మార్పీఎస్ నాయకులు సిరిసిల్ల శంకర్ అరికిల్ల లక్ష్మణ్ పర్స సమ్మయ్య ఎల్లంపల్లి శ్రీనివాస్ జంగా చక్రధర్ రెడ్డి బెజ్జంకి దిలీప్ కుమార్ శివం గారి సతీష్ మొలుగురి రాజ వీరు మోర మనోహర్ రమేష్ నారాయణస్వామి కరుణాకర్ ఓదేలు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# పేద ప్రజల ప్రభుత్వ పట్టాలు... రాజకీయ నాయకుల చేతుల్లోకి...

- విచారణకు హాజరుకావాలని కలెక్టర్,కమిషనర్‌కి సమన్లు జారీ చేసిన జాతీయ ఎస్టి కమిషన్



**అక్షర వేదం/మేడ్చల్ మల్కాజ్గిరి, మేడిపల్లి,ఏప్రిల్ 23:** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ లోని మేడిపల్లి బాపూజీ నగర్ 62/1 సర్వే నెంబర్లు అసెంబ్లీ ఎన్నికల ముందు బీదవాళ్లకు ప్రభుత్వ పట్టాలు ఇచ్చింది. ఇచ్చిన ప్రభుత్వ పట్టాలని అమాయకులైన నిరుపేదల నుండి కొంతమంది రాజకీయ నాయకులు కలిసి బలవంతంగా గుంజుకోవడం జరిగింది.బాధితులను ఆదుకోవాలని ఎమ్మార్వో,ఆర్డీవో, కలెక్టర్ ని కలిసి వినతిపత్రం అందజేయడం జరిగింది.వారి నుండి ఎలాంటి స్పందన రాకపోవడంతో పీర్జాదిగూడ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీలతభద్రు నాయక్ ఆధ్వర్యంలో ఢిల్లీలోని జాతీయ ఎస్టీ కమిషన్ కు బాధితుల సమస్యను తెలియజేయడం జరిగింది. స్పందించిన జాతీయ ఎస్టీ కమిషన్ మార్చి నెలలో కలెక్టర్,కమిషనర్ కి నెల రోజుల్లో ఎందుకు స్పందించలేదో వివరణ ఇవ్వాలని నోటీసులు జారీ చేయడం జరిగింది.నెల రోజులు దాటిన ఎలాంటి వివరణ రాకపోవడంతో ఈనెల 21న మేడ్చల్ జిల్లా కలెక్టర్ కి,రాచకొండ పోలీస్ కమిషనర్ కి విచారణకు మే 6న హాజరై వివరణ ఇవ్వాలని లేనిచో చట్టపరమైన చర్యలు ఉంటాయని ఢిల్లీలోని జాతీయ ఎస్టీ కమిషన్ సమన్లు జారీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా బుధవారం కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు శ్రీలత బద్రునాయక్ బాపూజీ నగర్ లో బాధితులతో కలిసి పర్యటించి తప్పక న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తానని ఈ పోరాటం మార్గంలో ఎన్ని ఇబ్బందులు ఎదురైనా అమాయక గిరిజన ప్రజల తరఫున పోరాడడానికి సిద్ధంగా ఉన్నానని ఈరోజు నిర్వహించిన విలేకరుల సమావేశంలో తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బాధితురాళ్ళు బద్రి,సౌందర్య, పద్మ, వసంత ,పత్తి భాయ్ తదితర బాధిత కుటుంబాలు, స్థానిక బంజారా నాయకులు గుగులోతు శ్రీనివాస్ నాయక్, రవి నాయక్, సురేందర్ నాయక్, సుమన్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# పాత్రికేయునికి సన్మానం

**అక్షర వేదం/కోరుట్ల ఏప్రిల్ 23:** టి యు డబ్ల్యూ జే (ఐజేయు) మెట్ పల్లి ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన మహమ్మద్ అజీమ్ ను బుధవారం బీసీ నాయకులు కురుమ దేవయ్య,గురుకు లాల రాష్ట్ర పేరెంట్ కమిటీ సభ్యులు గో రుమంతుల సురేందర్ సన్మానించా రు.ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి చొరవ చూపుతూనే జర్నలిస్టు సంఘం లో మరెన్నో పదవులు అధిష్టించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కుతు బ్ పాషా,అందే మారుతి పలువురు నా యకులు ఉన్నారు





# సిఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేత

**అక్షర వేదం/అలంపూర్/అయిజ:** జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు అలంపూర్ నియోజకవర్గంలోని అయిజ మండల పరిధిలోని కిష్టాపురం గ్రామానికి చెందిన సోములమ్మ కు సీఎంఆర్ఎఫ్ ద్వారా 15,000/రూపాయల చెక్కును అందించడం జరిగినది. ఎమ్మెల్యేతో పాటు బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

# న్యాయవాదుల సంక్షేమం కోసమే బార్ కౌన్సిల్



**అక్షర వేదం/కోరుట్ల ఏప్రిల్ 23:** న్యాయవాదుల సంక్షేమం కోసమే బార్ కౌన్సిల్ ఉందని కౌన్సిల్ సభ్యులు కాసు గంటి లక్ష్మణ్ కుమార్ అన్నారు. బుధ వారం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సీవోపి అవగాహనా సద స్సులో ప్రసంగించారు.ఆ యన మాట్లాడుతూ ఇప్పుడు మారిన బార్ కౌన్సిల్ నిబంధనల ప్రకారం ప్రతి న్యాయవాది ఐదేళ్లకు ఒకసారి ప్రాక్టీస్ చేస్తున్నట్టు సర్టిఫికెట్ పొందాలన్నారు. కొత్తగా సభ్యత్వం నమోదు చేసుకునే న్యాయవాదులు వెల్ఫేర్ ఫండ్ చెల్లించా లని సూచించారు. కొత్తగా వచ్చే న్యాయ వాదులు డ్రెస్ కోడ్, ప్రవర్తన నిబందనలు పాటించాలని అన్నారు.అనంతరం ఆ యనకి బార్ అసోసియేషన్ ఆధ్వర్యం లో సన్మానించారు.ఈ కార్యక్రమం లో బా ర్ అసోసియేషన్ అధ్యక్షులు కంతి మో హన్ రెడ్డి, ఉపాధ్యక్షులు తోగిటి రాజశేఖ ర్, ప్ర ధాన కార్యదర్శి పసునూరి శ్రీనివా స్,సంయుక్త కార్యదర్శి గజేల్లి రాందాస్ కల్చరల్ కార్యదర్శి సుమలత, స్పోర్ట్స్ కార్యదర్శి బిగుర్ల శంకర్,ఈసి మెంబర్లు మన్నె గంగాధర్, గురిజెలా గోపి, గజాబిం కర్ వెంకటేష్ మరియు బార్ అసోసియే షన్ సభ్యులు పాల్గొన్నారు.

# జడ్పీహెచ్ఎస్ బాలికల పాఠశాలలో సాంకేతిక శిక్షణ శిబిరం



**అక్షర వేదం/మంథని ఏప్రిల్ 23:** తెలంగాణ ప్రభుత్వ ప్రోత్సాహంతో స్థాపించబడిన దేశంలోనే అతిపెద్ద ప్రోటోటైపింగ్ కేంద్రం,టీ వర్క్స్ విద్యార్థుల సృజనాత్మకతను పెంపొందించేం దుకు కృషి చేస్తున్న బెటర్ వైట్స్ సంస్థలు సంయుక్తంగా మంథని మండలంలోని జడ్పీహెచ్ఎస్ బాలికల పాఠశాలలో ఏప్రిల్ 23 ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు సాంకేతిక శిక్షణ శిబిరాన్ని నిర్వహించాయి.ఈ శిబిరంలో సుమారు 70 నుండి 100 మంది విద్యార్థులు పాల్గొన్నారు. వారు నిర్మాణ రంగంలో ఉపయోగించే క్రేన్,జెసిబి వంటి యంత్రాలు,వ్యవసాయ రంగంలో ఉపయోగించే హార్వెస్టర్,డ్రిల్లర్, కల్టివేటర్ వంటి యంత్రాల నిర్మాణ విధానాలు పనితీరును ప్రాక్టికల్‌గా అనుభవించారు.విద్యార్థులు బెటర్ వైట్స్ అందించిన స్టీమ్ కిట్లను ఉపయోగించి ఈ యంత్రాలను స్వయంగా నిర్మించి వాటి పనితీరును అర్థం చేసుకున్నారు.ఈ శిబిరంలో టీ వర్క్స్ నుండి రాకేష్,ఉదయ్ బెటర్ వైట్స్ నుండి నుండి అనిల్ బృందం పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.విద్యార్థుల ఉత్సాహం ఆసక్తి ఈ శిబిరాన్ని మరింత విజయవంతంగా మార్చాయి అని అన్నారు..

# జపాన్ టూర్ లోడా. జిల్లెల చిన్నా రెడ్డి

**అక్షర వేదం/వనపర్తి:** జపాన్ టూర్ లో భాగంగా ఒసాకాలో టోసీకి సుజుకి ని కలిసిన తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డా. జిల్లెల చిన్నా రెడ్డి.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మరియు వెటర్నరీ డైరెక్టర్ బోడి మందాడి గోపి, శ్రీధర్ వాసిరెడ్డి, జిల్లెల అనురాగ్ పాల్గొన్నారు.



# గ్రామాల్లో నీటి ఎద్దడి రాకుండా చర్యలు చేపట్టాలి

**• నదుల్లో ఉన్న నీటి నిల్వలపై ఆరా తీసిన ఎమ్మెల్సీ,ఎమ్మెల్యే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి తాగునీరు ఇవ్వాలి**



అక్షర వేదం/అలంపూర్: ఎట్టి పరిస్థితుల్లో నూ గ్రామాల్లో నీటి కష్టాలు ఉండకూడదు ఆర్. డబ్ల్యూఎస్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన ఎమ్మెల్సీ చల్లా వెంకట్రాంరెడ్డి, ఎమ్మెల్యే విజేయుడు,జిల్లాలో ఎట్టి పరిస్థితుల్లో తాగునీటి ఎద్దడి రాకుండా చర్యలు చేపట్టాలని ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి, ఎమ్మెల్యే విజేయుడు ఆర్ డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు.మిషన్ భగీరథ, ఇంట్రా,వాటర్ గ్రిడ్ అధికారులతో వారు సమీక్ష నిర్వహించారు. జిల్లాలో ఉన్న కృష్ణ,తుంగభద్ర నదుల్లో ప్రస్తుతం నీటి నిల్వలు ఎంత మేర ఉన్నాయని,వాటి ద్వారా గ్రామాలకు వేసవిలో నీరు అందించేందుకు అధికారులు చేసిన ఏర్పాట్లు ఏంటని ఆరా తీశారు. నదుల్లో నీటి నిల్వలు తగ్గే నేపథ్యంలో ముందస్తుగా ప్రత్యామ్నాయ మార్గాలను సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు.డెడ్ స్టోరేజ్ కి నీరు చేరుకున్న క్రమంలో ఆవి కలుషితమయ్యే అవకాశం ఉందని,ప్రత్యేక దృష్టి పెట్టి ఫిల్టరైజేషన్ పకడ్బందీగా చేయాలని సూచించారు.సాధారణ సమయంలో కూడా నీటి కష్టాలు ఎదుర్కొనే గ్రామాలు,ఈ వేసవిలో మరింత ఇబ్బందులు పడే అవకాశాలు ఉంటాయని,వాటి పై దృష్టి పెట్టి నీటి ఎద్దడి రాకుండా చూడాలన్నారు.ఇప్పటిదాకా అధికారులు చేసిన ఏర్పాట్లు ఎలా అమలవుతున్నాయని అడిగి తెలుసుకున్నారు.ప్రజలకు నీరు అందించటంలో నిర్లక్ష్యం చేయవద్దని,ఎలాంటి అవరోధాలు ఎదురైనా,అవసరాలు వచ్చినా వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు.మిషన్ భగీరథ వాటర్ గ్రిడ్ అధికారులు వెంకటరమణ,శ్రీధర్ రెడ్డి, పరమేశ్వరి,డిఇ లు,ఏఈ లు,ఆర్ డబ్ల్యూ ఎస్ సిబ్బంది,బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ విద్యలో మెరిసిన మట్టి గొంతుక

**• ఆకే పోగు మై.రాముడు,బలిగెర ఉపేంద్ర,సమక్షంలో మట్టి గొంతుకకు సన్మానం**



అక్షర వేదం/గద్వాల/గట్టు: సంచార జాతుల్లో పుట్టి ఊరూరూ తిరిగితే గాని పూట గడవని స్థితిలో ఉండే తోలు బొమ్మలాట ఆడించే కులంలో నుండి ఎదిగిన విద్యా కుసుమం బొప్పల వినోద్,గట్టు మండలం తప్పట్లమోర్సు గ్రామానికి చెందిన బొప్పల శ్రీనివాస్ కుమారుడు బొప్పల వినోద్ ఇంటర్మీడియట్ పరీక్షల్లో 979/1000 మార్కులు సాధించాడు.ఈ జాతిలో నుండి మొట్ట మొదటగా పై చదువుల వరకు వెళ్లిన విద్యార్థి వినోద్ మాత్రమే ఉండడం విశేషం,విద్య మాత్రమే ఆత్మ గౌరవం,ఉన్నత స్థానాన్ని ఇస్తుందని,అట్టడుగు జాతుల నుండి ఎదిగి ఈ దేశానికి రాజ్యాంగం అందించిన డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ మరియు నడిగడ్డ నుండి స్వశక్తిగా ఎదిగిన తెలంగాణ రాష్ట్ర మొదటి బీసీ కమిషన్ మెంబర్ డాక్టర్ ఆంజనేయగౌడ్ తనకు ఆదర్శమని అన్నారు.ఇంకా గొప్ప చదువులు చదివి సాఫ్ట్ వేర్ రంగంలో ఉన్నత స్థానానికి ఎదిగి,నన్ను కన్న తల్లిదండ్రులకు,గ్రామానికి,తమ జాతికి, చదువు చెప్పిన గురువులకు మంచి పేరు తెస్తానని బొప్పల వినోద్ తెలిపారు.బొప్పల వినోద్ తన కలలను నెర వేర్చుకునేలా ఎదగాలని దీవిస్తూ మాజీ సైనికుడు ఆకేపోగు మై.రాముడు ఆధ్వర్యంలో మరియు,బిఆర్ టియు డ్రైవర్ అసోసియేషన్ అధ్యక్షుడు బలగేర ఉపేంద్ర సమక్షంలో,వినోదు ను శాలువా పూల దండతో ఎర్రవల్లి ఎస్వీఆర్ కాలనీలో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మాజీ సైనికుడు మై.రాముడు కొండేరు యోహాను ఆకేపోవు దావీదు(!టైలర్),మేస్త్రి గోకారి జగదీష్ రెడ్డి,శంషాబాద్ రమేశ్, నరసింహ,తదితరులు పాల్గొన్నారు.

# అలంపూర్ పట్టణంలో కేంద్ర ప్రభుత్వం ప్రసాద్ స్కీమ్ నిధులతో కట్టించిన

**• భోజన శాల,వసతి గ్రూహాలను ఉపయోగించుకొని రాష్ట్ర ప్రభుత్వము మరియు దేవాదయ శాఖ • బీజేపీ జోగులాంబ గద్వాల జిల్లా మాజీ అధ్యక్షులు ఎస్.రామచంద్రారెడ్డి**

అక్షర వేదం/అలంపూర్: ఇంకా ఎన్ని రోజులు సమయం కావాలి మీకు భక్తుల బాధలు మీకు రాష్ట్ర ప్రభుత్వం కు పట్టవా.రాష్ట్ర ప్రభుత్వం సరైన మౌలిక సదుపాయాలు అందించడం లేదు భక్తులకు అసలు ప్రసాద్ భవనం ఉన్నది అని కూడా తెలియదు. నేడు అలంపూర్ పట్టణం నందు అలంపూర్ పట్టణ అధ్యక్షుడు ఎం శరత్ బాబు ఆధ్వర్యంలో ప్రసాద్ స్కీం,తో పూర్తి అయిన భవనం దగ్గర బీజేపీ బృదం వెళ్లి పూర్తిగా పరిశీలన చేసి అనంతరం మాజీ జిల్లా అధ్యక్షులు రామచంద్రారెడ్డి మాట్లాడుతూ.కేంద్ర ప్రభుత్వం ప్రసాద్ స్కీమ్ ద్వారా జోగులాంబ ఆలయానికి వచ్చు భక్తుల సౌకర్యం కొరకు నిర్మింపబడిన వసతి గృహాలు మరియు భోజనశాలను రాష్ట్ర ప్రభుత్వం విని యోగించుకోకపోవడం ద్వారా నిరసనను వ్యక్తం చేయడం జరిగింది.ఇందుకోసం కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి,నరేంద్ర మోడీ,2021 నందు 80 కోట్లు రూపాయలు అలంపూర్ కి కేటాయించగా సరిగా ఉపయోగించుకోకుండా కేవలం ఇక్కడి ప్రజా ప్రతినిధులు 36 కోట్ల 72 లక్షలు మాత్రమే విని యోగించుకోవడం జరిగింది.పైగా కట్టించి ఇచ్చిన వాసతిగృహాలను కుడా రాష్ట్ర ప్రభుత్వం దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రివర్యులు, కొండా సురేఖ విని యోగించుకోవడం,ఇంకా మొక్కు తీర్చుకొని రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి గమనార్ధంగా మిగిలింది. జోగులాంబ అమ్మవారి ఆలయంలో ఉన్న భోజనశాల సత్రం భక్తులు చాలా ఇబ్బందులకు గురవడం జరుగుతుంది.కావున తక్షణమే భోజనశాలను కొత్తగా నిర్మించిన ప్రసాద్ స్కీమ్ దగ్గరకు తరలించగలరు మరియు భక్తుల కొరకు ఎలక్ట్రికల్ వాహనాలను ఏర్పాటు చేయవలసిందిగా మరియు భక్తులకు నూతన భవనాన్ని అందించవలసిందిగా కోరడమైనది.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కంటెస్టెంట్ అభ్యర్థి రాజగోపాల్,రాష్ట్ర బీజేవైఎం ఉప అధ్యక్షులు రాజశేఖర్ శర్మ, అలంపూర్ మండలం బీజేపీ అధ్యక్షులు ఈశ్వర్,జిల్లా కన్సిల్ నెంబర్ రంగస్వామి,మరియు అలంపూర్ పట్టణ ప్రధాన కార్యదర్శి నరేష్,ప్రధాన కార్యదర్శి మహేష్ కార్యదర్శి పరుశురాం, మొదలగున వారు పాల్గొనడం జరిగింది.



# ఈత సరదా విషాదం కాకూడదు

**• తల్లిదండ్రులు తమ పిల్లలను జలాశయాల,చెరువులు, కాలువలు,కుంటల వద్దకు వెళ్లకుండా జాగ్రత్త లు తీసుకోవాలి**



అక్షర వేదం/జోగులాంబ గద్వాల: ఈత వచ్చిన కుటుంభ సభ్యుల సంరక్షణలోనే చిన్నారులు బావులు,చెరువులు,కాలువలు, కుంటల దగ్గరకు వెళ్లాలి.జిల్లా ఎస్పీ.టి.శ్రీనివాస రావు ఐపీఎస్. వేసవి కాలంలో పాఠశాలలు, కళాశాలలకు,సెలవులు రావడంతో ఎంతో మంది పిల్లలు,యువకులు ఎండ,వేడి,నుంచి సేద తీరటానికి, ఈత నేర్చుకోవడానికి జలాశయాల వద్దకు వెళ్ళడం ద్వారా ప్రమాదాలకు గురయ్యే అవకాశం వుందని కావున ఈత సరదా కుటుంబంలో విషాదం నింపకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా.ఎస్పీ టి. శ్రీనివాస రావు ఐపీఎస్ జిల్లా ప్రజలకు తెలియజేశారు.ఈత రానివారు బావులు,చెరువుల వద్దకు ఒంటరిగా వెళ్లకూడదని, ఈతను నేర్చుకునే చిన్నారులు, యువతి,యువకులు,ఈత వచ్చిన వారి తల్లిదండ్రుల సమక్షంలో నేర్చుకోవాలని సూచించారు. ముఖ్య%శీ%గా తల్లిదండ్రులు తమ పిల్లలను జలాశయాల వద్దకు చెరువుల వద్దకు కాలువల వద్దకు కుంటలు వద్దకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.చిన్నారులు, మహిళలు బట్టలు ఉతికే%శీ%దికు చెరువుల దగ్గరకు కుడా ఈత వచ్చిన కుటుంబ సభ్యుల వెంట మాత్రమే వెళ్ళాలనీ తెలిపారు. అలాగే పోలీస్ కళా బృందం ద్వార గ్రామాలలో ఈతకు వెళ్ళే చిన్నారులు తీసుకోవాల్సిన జాగ్రత్తల పై కూడా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని,ముఖ్యంగా తల్లీ దండ్రులు వేసవి సెలవులలో తమ పిల్లలపై దృష్టి పెట్టాలని సూచించారు.

# ఆత్మీయ మిత్రుల ఆధ్వర్యంలో సంచార జాతి సంఘం మాజీ జిల్లా అధ్యక్షుని కుమారుడికి ఘన సన్మానం



అక్షర వేదం/జోగులాంబ గద్వాల: జాతి మూలాలను,జాతి బ్రతుకులను చదివి 979/1000 అత్యధిక మార్కులు సాధించిన వినోద్ ఎందరికో ఆదర్శం జోగులాంబ గద్వాల జిల్లా ఏప్రిల్ 23.బుధవారం గట్టు మండలం తప్పెట్ల మొర్సు గ్రామానికి చెందిన సంచార జాతి సంఘం మాజీ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ కుమారుడు వినోద్,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెలువడించిన ఇంటర్మీడియట్ ఫలితాలలో 979/1000 అత్యధిక మార్కులు సాధించిన విషయాన్ని తెలుసుకున్న వారి ఆత్మీయ మిత్రబృందం పవన్ కుమార్,రెలారే ప్రసాద్,శంకర్,గట్టన్న,రమేష్,చిన్న యాదవ్,ఎస్.తిరుమలేష్ కలిసి విద్యార్థి వినోద్ ను శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,అక్షరాస్యతలో వెనుకబడ్డ గట్టు మండలం తప్పెట్ల మోర్స్ గ్రామం వినోద్ తండ్రి శ్రీనివాస్ యొక్క జీవనాధారమైన సంచార జీవితం,ఒకచోట నుండి మరొక చోటికి వలస జీవనాధారమైన సంచార జాతి బ్రతుకులను దగ్గరుండి చూసిన విద్యార్థి వినోద్ జీవితాన్నే తన లక్ష్యంగా మలుచుకొని కష్టపడి చదువుకొని ఇంటర్మీడియట్ ఫలితాలలో 979/1000 మార్కులు సాధించడం.నేటి విద్యార్థి లోకానికి మరెంతో ఆదర్శమని అన్నారు,భవిష్యత్తు లో విద్యారంగంలో వినోద్ మరెంతో ఉన్నతమైన స్థాయిలో ఎదగాలని మనసారా వారు ఆకాంక్షించారు.

# అందరూ ఆరోగ్యంగా ఉండడమే ప్రభుత్వ లక్ష్యం

**• నాగిరెడ్డిపల్లిలో ఘనంగా పోషణ పక్ష ఉత్సవాలు**

**• జనగామ జిల్లా మహిళా సంక్షేమాధికారి ఫ్లోరెన్స్**

బచ్చన్నపేట ఏప్రిల్ 23(అక్షరవేదం): అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే చిన్నారులు, గర్భిణీలు, బాలింతలతో పాటు గ్రామాల్లోని మహిళలంతా సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని, ఇందుకు గాను అంగన్వాడీ టీచర్లు కృషి చేయాలని జనగామ జిల్లా మహిళా సంక్షేమాధికారి ఫ్లోరెన్స్ అన్నారు. మంగళవారం మండలంలోని లింగంపల్లి క్లస్టర్ పరిధిలోని అంగన్వాడీ టీచర్లు అందరూ కలిసి నాగిరెడ్డిపల్లిలో పోషణ పక్షోత్సవాలు, గ్రాడ్యుయేషన్ దినోత్సవం కన్నుల పండువగా, ఓ పండుగలా నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ కవిత అధ్యక్షతన జరిగిన సమావేశంలో డీడబ్ల్యూవోతో పాటు జనగామ ఐసీడీఎస్ సీడీపీవో రమాదేవి, ఎంపీడీవో మల్లికార్జున్, ఎంఈవో వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. ప్రతీ మహిళా సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలన్న ఆశయంతో ప్రభుత్వం అంగన్వాడీలను మరింత బలోపేతం చేస్తుందన్నారు. కేంద్రాల ద్వార గర్భినీలు, బాలింతలు, చిన్నారులకు పౌష్టికాహారం అందజేస్తుందన్నారు. ఆకు కూరలు, కూరగాయలు, రాగులు, సద్దలు, తైదలు, పల్లి పట్టీలు, నువ్వుల ముద్దల పట్ల ప్రతీ ఒక్కరికి అవగాహన కల్పించాలన్నారు. ప్రతీ రోజు పౌష్టికాహారం తీసుకునేలా మరింత అవగాహన పెంచాలన్నారు. కేంద్రాల్లో చిన్నారులు వయస్సు తగ్గ బరువు లేకపోతే వారిని గుర్తించి వెంటనే వారి ఎదుగుదలకు కృషి చేయాలన్నారు. మంచి పౌష్టికాహారం, చిరుధాన్యాలు అందించాలన్నారు. కేంద్రాల ఎదుట కూరగాయలు, ఆకు కూరల తోటలు పెంచాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ప్రతీ చిన్నారి చేతులు సబ్బులతో శుభ్రంగా కడుక్కునేలా అవగాహన కల్పించాలన్నారు. వచ్చే విద్యా సంవత్సరం నాటిని అన్ని కేంద్రాల్లో పిల్లల హాజరు శాతం మరింత పెంచాల్సిన బాధ్యత టీచర్లతో పాటు చిన్నారుల తల్లితండ్రులపై ఆధార పడి ఉందన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాధాక్రిష్ణ, సీసీ నర్సిములు, మిషన్వశక్తి కోఆర్డినేటర్ శారద, పవిత్ర, హెల్త్ సూపర్వైజర్, ఏఎన్ఎంలు, ఆయా గ్రామాల అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు, పిల్లలు, వారి తల్లులు, గర్భినీలు, బాలింతలు పాల్గొన్నారు. అనంతరం గర్భినీలకు సామూహిక సీమంతాలు నిర్వహించి, చిన్నారులకు అన్నప్రాసన చేశారు



# గులాబీ జాతరకు భారీగా తరలాలి..

**- రజతోత్సవ సభను సక్సెస్ చేయాలి**



అక్షర వేదం/జోగులంబ గద్వాల: ప్రతి పల్లెలో పార్టీ జెండా ఎగరాలి.గద్వాల్ బిఆరెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ బాసు హనుమంతు నాయుడు ఆదేశాల మేరకు గట్టు మండలం గొర్లఖాన్ దొడ్డి, మరియు అరగిద్ద, చాగదోన, అంతంపల్లి గ్రామాలలో ఛలో వరంగల్ సభకు భారీగా తరలిరావాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమం లో గట్టు మండల బిఆరెస్ నాయకులు మాజీ సర్పంచ్ గోవిందు,తిమ్మప్ప గౌడ్, ఎస్ రాము నాయుడు, కరెప్ప, రాయపురం వీరేష్,మద్దిలేటి, బాబు, మరియు వివిధ గ్రామ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థి భవిష్యత్తుకు తల్లిదండ్రుల క్రమశిక్షణే ప్రధానం: డిఇఓ



అక్షరవేదం/గోదావరిఖని: ఏప్రిల్ 23: పాలకుర్తి మండలం ఎల్కలపల్లి గ్రామంలో బుధవారం బడిబాట కార్యక్రమంలో భాగంగ యుపిఎస్ ఎల్కలపల్లి ప్రభుత్వ పాఠశాలలో జరిగిన తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సమావేశంలో పెద్దపల్లి జిల్లా విద్యాధికారి మాధవి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. డీఈవో మాధవి మాట్లాడుతూ.. తల్లిదండ్రులు అందరూ కూడా విద్యార్థులందరినీ ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి ప్రభుత్వం అందించే నాణ్యమైన విద్య ను పొందాలని, ప్రభుత్వం పాఠశాలలో విద్యార్థులకు కంప్యూటర్ల ద్వారా కృత్రిమ మేధ ఉపయోగిస్తూ బోధనను ప్రవేశపెడుతున్నదని, తల్లిదండ్రులు ప్రభుత్వం వేసవికాలంలో ప్రవేశపెడుతున్న సమ్మర్ క్యాంపులను అందరూ విద్యార్థులు ఉపయోగించుకునేలా చూడాలని, వేసవిలో ఎండ తీవ్రత నుంచి పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలని, పిల్లల పెంపకంలో తల్లి పాత్ర ఆవశ్యకతని వివరించారు. పాఠశాల విద్యార్థులకు ప్రోగ్రెస్ కార్డులను అందజేశారు. పాలకుర్తి మండల విద్యాధికారి విమల, పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు రాములు, రేణుక, రమేష్, రాజమౌళి, రజిత, పరమేశ్, ఎ ఎపిసి చైర్మన్ రఘున, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం హన్సిక ను అభినందించిన ఎమ్మెల్యే



అక్షర వేదం/మహబూబ్నగర్: మహబూబ్ నగర్ పట్టణానికి చెందిన హొంగార్డు సత్యం గౌడ్ పుష్పలత కుమార్తె చి.తోకల హన్సిక కూచిపూడి నృత్యం లో గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సాధించింది. బుధవారం నాడు మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ని హన్సిక తన తల్లి తో కలిసి క్యాంపు కార్యాలయంలో కలిసి, గిన్నిస్ బుక్ రికార్డు ను మరియు మెడల్ ను ఎమ్మెల్యే కి చూయించారు. ఈ సందర్భంగా కూచిపూడి లో గిన్నిస్ బుక్ రికార్డు సాధించినందుకు చిన్నారి హన్సిక ను శాలువా కప్పి ఎమ్మెల్యే ఘనంగా సన్మానించి అభినందించారు. చదువులో సైతం మంచిగా రాణించాలని, ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి ఆయన ఆకాంక్షించారు.

# బహుజన్ సమాజ్ పార్టీలో చేరిక

అక్షర వేదం/ముత్తారం:ఏప్రిల్23: ముత్తారం మండలం ఖమ్మంపల్లి గ్రామానికి చెందిన ఏట సంపత్ బహుజన్ సమాజ్ పార్టీలో చేరడం జరిగినది.ఏటా సంపత్కు బహుజన్ సమాజ్ పార్టీ మంథని నియోజకవర్గం ఇంచార్జ్ జనగామ రవికుమార్,జిల్లా కోశాధికారి పులిపాక బొంద్యాలు పార్టీ కండువా కప్పి ఆహ్వానించడం జరిగినది. ఈ నియామకానికి సహకరించిన మంథని నియోజకవర్గ ఇన్చార్జ్ జనగామ రవికుమార్ కి,జిల్లా కోశాధికారి పులిపాక బొంద్యాలు కి కృతజ్ఞతలు తెలియజేశారు..పూలే అంబేద్కర్, కాన్సిరాం ఆశయా లను నా వంతుగా నేటి నుండి ప్రజల్లోకి తీసుకెళ్లి బహుజన్ సమాజ్ పార్టీని బలోపేతనీకి కృషి చేస్తానని తెలిపారు..



## పటేల్ ఐ కేర్ సహకారంతో ఉచిత కంటి పరీక్షల వైద్య శిబిరం



అక్షర వేదం/మంథని:ఏప్రిల్ 23: శ్రీ వైద్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో చిన్న ఓదాల గ్రామంలో ఉచిత మెగా వైద్య సేవలు బుధవారం రోజున పెద్దపల్లి జిల్లా మంథని మండలం లోని చిన్న ఓదాల గ్రామంలో పటేల్ ఐ కేర్ మంథని వారి సహకారంతో ఉచిత కంటి పరీక్షలు నిర్వహించడం జరిగింది.మెడికవర్ హాస్పిటల్ కరీంనగర్ సౌజన్యంతో గుండె సంబంధం ఈసీజీ,బిపి మధుమేహ పరీక్షలు బ్లడ్ షుగర్,వెయిట్ బరువు శ్రీ వైద్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో అఫ్తాల్మిక్ ఆఫీసర్ బుద్ధార్తి సతీష్ కుమార్ సహకారంతో మంథని మండలోని చిన్న ఓదాల గ్రామంలో మెగా ఉచిత వైద్య సేవలు నిర్వహించడంజరిగింది. వేసవి కాలంలో 41 డిగ్రీల ఎండలో మా గ్రామలో ఉచిత వైద్య సేవలు అందించడాన్ని అభినందించారు.ఈ కార్యక్రమంలో కుదుడుల రంజిత్ పటేల్ ,కొండ సురేశ్,చరణ్ అనీష్ కార్డియాలజీ ,మార్కెటింగ్ మేనేజర్ కోట కరుణాకర్ ,కో ఆర్డినేటర్ శ్రీకాంత్ మార్కెటింగ్ ఎక్సిక్యూటివ్ శ్రీనివాస్ మెడికల్ టెక్నిషియన్ బృందం పాల్గొన్నారు..

## మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కే బంగారు శ్రీనివాస్ అమ్మమ్మ మృతి డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి పరామర్శించారు



అక్షర వేదం/వనపర్తి: రేవల్లి మండల కేంద్రంలో వారం రోజుల క్రితం దురదృష్టవశాత్తు రేవల్లి మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కే బంగారు శ్రీనివాస్ అమ్మమ్మ చనిపోయిన విషయం తెలుసుకున్న వనపర్తి నియోజకవర్గ యువ నాయకుడు, ఏఐపిసి నేషనల్ హెడ్ (హెల్త్ కేర్ ప్రొఫెషనల్స్) డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి రేవల్లి మండల కేంద్రంలో వారి ఇంటికి వెళ్లి పరామర్శించడం జరిగింది. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తపరిచారు. ఇంటి పెద్ద దిక్కును కోల్పోయిన బాధ నుంచి త్వరగా కోలుకోవాలని కుటుంబ సభ్యులకు మనోధైర్యం చెప్పారు . రేవల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ఎంపిటిసి సభ్యులు వంకేశ్వరం అంజనమ్మ రాములు, జబ్బు శ్యాంసుందర్ ,అంకురి లక్ష్మయ్య,మధు యాదవ్, చెన్నారం మోహన్, తదితరులు పాల్గొన్నారు

## అహోబిల మఠం 27వ పీఠాధిపతుల బృందావనం దేవాలయ ప్రహరీ గోడ నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే



అక్షర వేదం/జోగులాంబ గద్వాల: గద్వాల జిల్లా కేంద్రంలోని నది అగ్రహారం సమీపంలో శ్రీ అహోబిల మఠం 27వ పీఠాధిపతుల బృందావనం దేవాలయం ప్రహరీ గోడ నిర్మాణానికి ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి భూమి పూజ చేసి పనులను ప్రారంభించడం జరిగినది అనంతర దేవాలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులను పొందడం జరిగింది వేద బ్రాహ్మణులు ఎమ్మెల్యే కి శాలువా కప్పి పూలమాలవేసి అక్షింతలు వేసి ఆశీర్వదించడం జరిగింది దేవాలయ అభివృద్ధికి నా వంతు సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు. మాజీ జెడ్పిటిసి, మాజీ సర్పంచ్ రఘువర్ధన్ రెడ్డి, నాయకులు ఆంజనేయులు, సవారన్న బాలు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## "అడ్మిషన్ల" కోసం మెట్ పల్లి ప్రభుత్వ కళాశాల "సిబ్బంది" ప్రచారం



అక్షర వేదం/కోరుట్ల ఏప్రిల్ 23: ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులైన విద్యార్థినీ,విద్యార్థులు మెట్ పల్లి పట్టణం లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విధిగా చేరాలని ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే.వేంకయ్య పిలుపునిచ్చారు. జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్ట ణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, మెట్ పల్లి మార్కెట్ ఏరియా,గోల్ హనుమాన్ ఏరియా తదితర ప్రాంతాల్లో అడ్మిషన్ల కోసం మెట్ ప ల్లి ప్ర భుత్వ డిగ్రీ కళాశాల సిబ్బంది బుధవా రం రోజున విస్తృతంగా ప్రచారం చేశా రు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్, విద్యార్థు లను ఉద్దేశించి మాట్లాడుతూ మెట్ పల్లి కళాశాలలో చేరిన విద్యార్థులకు ఎ లాంటి ఫీజులు ఉండవని ఉచిత బోధన అందించడం జరుగుతుందన్నారు. కళా శాలలో అన్ని సౌకర్యాలు ఉన్నాయని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకో వాలని ప్రిన్సిపాల్ డాక్టర్ కే.వేంకయ్య పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో క ళాశాల సిబ్బంది వై.శ్రీనివాస్ తదితరులు పా ల్గొన్నారు.అదేవిధంగా కళాశాల సి బ్బంది ఇబ్రహీంపట్నం మండలంలోని ఇ బ్రహీంపట్నం,గోధూరు, వేములకుర్తి, డ బ్బా, యామాపూ ర్,తిమ్మాపూర్ తది తర గ్రామాలలో అడ్మిషన్ల కోసం విస్తృ తంగా విద్యార్థులకు అవగాహన కల్పిం చి,విస్తృతంగా ప్రచారం చేశారు.ఈ అడ్మిషన్ల ప్రచార కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ తొంటి దేవన్న,కళాశాల అకాడమిక్ కో - ఆర్డినేటర్ బిల్ల రాజేంద ర్,కామర్స్ డిపార్ట్మెంట్ హెచ్ ఓ డి ఏ.మ నోజ్ కుమార్ ల తో పాటు లెక్చరర్లు గట్ట య్య ,అంజయ్య, శ్రీకాంత్,సత్తయ్య తది తరులు పాల్గొన్నారు.వేసవి దృష్ట్యా కళా శాల సిబ్బంది ఉదయమే వివిధ గ్రామా లకు వెళ్ళి,డిగ్రీ అడ్మిషన్ల కోసం ప్రచారం చేయటం విశేషం.

## బొగ్గు గనుల రక్షణ టీబీజీకేఎస్‌కే సాధ్యం: ఎమ్మెల్సీ కవిత

- కార్మికుల హక్కులు కాపాడేందుకు టీబీజీకేఎస్ నిరంతరం కార్మికుల పక్షాన పోరాటం చేస్తుందని కల్వకుంట్ల కవిత అన్నారు






అక్షరవేదం/గోదావరిఖని: ఏప్రిల్ 23: తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం ఆధ్వర్యంలో బుధవారం గోదావరిఖని కేంద్ర కార్యాలయం లో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా సంఘం గౌరవ అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాతనే సింగరేణి కార్మికుల సమస్యలు పరిష్కారం జరిగాయని అంతకుముందు జాతీయ సంఘాల పేరుతో సమస్యలు పరిష్కారం కాకుండా కాలయాపన చేశారని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం చే సింగరేణి సంస్థ మనుగడ అభివృద్ధికి అనేక చర్యలు చేపట్టి ఇతర రాష్ట్రాలలో కూడా సింగరేణి సంస్థ వ్యాప్తి చెందేందుకు ఒడిస్సాలో నైని బ్లాక్ సాధించుకున్నామని తెలిపారు. కార్మికులకు మెరుగైన వేతనాలు సౌకర్యాలు హక్కుల ఒక టీబీజీకేఎస్ తోనే సాధ్యమయ్యాయని ప్రస్తుత ప్రభుత్వం కార్మిక సంఘాలు ఉపన్యాసాలకే పరిమితం అవుతున్నారని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల హక్కుల హరిస్తున్న నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని మే నెల 20న జరిగే బొగ్గుగనుల దేశవ్యాప్త సమ్మెలో కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కాంట్రాక్ట్ కార్మికులకు మెరుగైన వేతనాలు కెసిఆర్ ప్రభుత్వంలోనే నిర్ణయాలు జరిగాయని ప్రస్తుతం అమలు అవుతున్నాయని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన చట్ట వ్యతిరేకమైన లేబర్ కోడ్ లు కుదింపు ను కార్మికులు వ్యతిరేకించాలని, టీబీజీకేఎస్ కు కార్మికులు అండగా నిలిచి 20న జరిగే సమ్మెను సింగరేణి కార్మికులు కాంట్రాక్ట్ కార్మికులు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అంతకుముందు కలగవకట్ల కవిత కు భారీ ర్యాలీ, గజమాలతో ఘనంగా స్వాగతం పలికారు. సంఘం అధ్యక్షులు మిరియాల రాజిరెడ్డి అధ్యక్షతన జరిగిన వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసి రామ్మూర్తి తో పాటు నాయకులు కౌశిక హరి, వివిధ డివిజన్ల నాయకులు, సెంట్రల్ కమిటీ, డివిజన్ కమిటీ, ఫిట్ సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గీతం ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో యాన్యువల్ డే సెలబ్రేషన్స్..

- సాంస్కృతిక ప్రదర్శనలతో అలరించిన విద్యార్థులు





అక్షర వేదం/జోగులంబ గద్వాల్: యాన్యువల్ డే సెలబ్రేషన్స్ కు ముఖ్య అతిథిగా హాజరైన గద్వాల నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు గద్వాల నియోజకవర్గం గట్టుమండలం బల్గెర గ్రామంలో గీతం ఇంగ్లీష్ మీడియం స్కూల్లో యాన్యువల్ డే సెలబ్రేషన్స్ ఘనంగా నిర్వహించారు.పాఠశాల బృందం ఆధ్వర్యంలో విద్యార్థిని,విద్యార్థులకు ఉపన్యాసం, వివిధ సాంస్కృతిక కళా ప్రదర్శనలు నిర్వహించారు.ఈ యొక్క సెలబ్రేషన్ కి ముఖ్య అతిథిగా బాసు హనుమంతు నాయుడు హాజరై,జ్యోతి ప్రజ్వలన చేసి, ప్రారంభించారు. వారికి పాఠశాల విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు ఘనంగా స్వాగతం పలికారు. ఆయన విద్యార్థులను చదువుతో పాటు ఇతర అన్ని రంగాల్లో తీర్చిదిద్ది వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసేందుకు పాఠశాల బృందం కృషి చేయడం అభినందనీయమని అన్నారు.విద్యార్థులు మంచిగా చదువుకొని రాబోయే రోజుల్లో మండలానికి మరియు గ్రామానికి మీ తల్లితండ్రులకు మంచి పేరు తీసుకురావాలని వారు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో నూర్ పాషా,బాసు గోపాల్, పాఠశాల ఉపాధ్యాయులు రమేష్,వీరన్న, విక్రమ్, పాఠశాల బృందం విద్యార్థులు మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సెలవులకు వచ్చిన విద్యార్థులు జాగ్రత్తగా ఉండాలి



అక్షర వేదం/కోరుట్ల ఏప్రిల్ 23: ఈనెల 24 నుండి జూన్ 12 వరకు ప్ర భుత్వం వేసవి సెలవులు ఇవ్వ డంతో విద్యార్థులంతా తమ ఊర్లోకి వస్తున్న విద్యార్థిని విద్యార్థులు ఈ వేసవి సెలవులను మీ భవిష్య త్తుకు ఉపయోగపడే కోడింగ్ భాష గాని, కంప్యూటర్, మగ్గం వర్క్,చెస్,మీకు ఏది అందుబాటులో ఉంటే అది నేర్చుకోండి మీకు ఇష్టమైన ఆ టలు కూడా ఆడుకోండి.కానీ చెరువులు, బావులు , కెనాల్ ,గోదారి దగ్గరికి వెళ్ళవ ద్దని మెట్ పల్లి పట్టణానికి చెందిన సురేం దర్ గోరుమంతుల గురుకులాల రాష్ట్ర పేరెంట్ కమిటీ సభ్యుడు విజ్ఞప్తి చేశారు. మీకు తెలిసి తెలియక స్నేహితులతో అ క్కడి కి వెళ్లి మీ ప్రాణాలకు ఇబ్బంది కరం చేసుకోవద్దు మీ అమ్మానాన్నలను జీవి తాంతం దుఃఖపడే పని చేయవద్దని వి ద్యార్థిని విద్యార్థులను కోరడం జరిగింది. అమ్మానాన్నలకు కూడా మీ పిల్లలపై పూ ర్తి బాధ్యతతో స్కూల్ సెలవులు పూర్తి అ య్యే వరకు మీ పిల్లలను కంటికి రెప్పలా ఇంటిదగ్గర చూసుకోవలసిన బాధ్యత మీపై ఉంది మీకు ఎన్ని పనులు ఉన్నా పిల్లలను ఇంటి నుండి బయటకు రావ ద్దని చెప్పి మీరు పనులకు వెళ్లాలని కో రాడు ప్రతి గ్రామంలో ఉండే విడిసీలు గ్రామ సెక్రెటరీలు ఉదయం సాయంత్రం మైకుల ద్వారా పిల్లలు చెరువుల దగ్గరికి వాగుల దగ్గరికి గోదారి దగ్గరికి కెనాల్ దగ్గరికి వెళ్ళవద్దని ప్రచారం చేయాలని విజ్ఞప్తి చేశాడు పట్టణాలలో ఉండే విద్యా ర్థిని విద్యార్థుల కోసం మున్సిపల్ వాహ నాల ద్వారా వాడ వాడలో ప్రచారం చే యాలని గ్రామాల్లోని వీడీసీలు,గ్రామ సెక్ర టరీలు,మున్సిపల్ కమిషనర్లు జిల్లా అ ధికారులు అందరూ విద్యార్థులపై ప్రత్యే క శ్రద్ధ తీసుకొని విద్యార్థులు సెలవులు ముగించుకొని స్కూళ్లకు వెళ్లే వరకు ప్రతి ఒక్కరు తమ బాధ్యతగా తీసుకోవాలని కోరడం జరిగింది

## భూ భారతి చట్టంపై సందేహాల నివృత్తికి కృషి: జిల్లా కలెక్టర్



అక్షర వేదం/మంథని:ఏప్రిల్ 23: భూసమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన ఆర్వోఆర్ భూ భారతి చట్టంపై రైతులకు,ప్రజలకు ఉన్న సందేహాలను పూర్తిస్థాయిలో నీవృత్తి చేస్తున్నామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం మంథని మండలంలోని నాగారం రైతు వేదిక వద్ద నిర్వహించిన భూ భారతి చట్టం అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొన్నారు.భూ భారతి చట్టం లోని వివిధ అంశాలను కలెక్టర్ రైతులకు, ప్రజలకు,పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ భూ సమస్యలపై అధికారులు అందించిన ఆర్డర్ పై భూ భారతి చట్టం ప్రకారం ఆప్పీల్ చేసుకునే అవకాశం ఉందని రెవెన్యూ డివిజన్ అధికారి నిర్ణయం పై కలెక్టర్ వద్ద కలెక్టర్ నిర్ణయం పై భూమి ట్రిబ్యునల్ వద్ద అపీల్ చేసుకోవచ్చని గతంలో ధరణి వ్యవస్థ ఉన్నప్పుడు ఏదైనా అభ్యంతరాలు ఉంటే సివిల్ కోర్టుకు మాత్రమే వెళ్లాల్సి ఉండేదని నేడు ఆ అవసరం లేకుండా అప్పీల్ వ్యవస్థకు అవకాశం కల్పించిందని అన్నారు.అప్పీల్ వ్యవస్థ అందించిన తీర్పు తర్వాత కూడా సంతృప్తి చెందకపోతే సివిల్ కోర్టు వెల్లవచ్చని దరఖాస్తుదారులకు అవసరమైన ఉచిత న్యాయ సలహాను ప్రభుత్వం అందిస్తుందని అన్నారు.ప్రతి గ్రామంలో రెవెన్యూ రికార్డులు తయారు చేసి ప్రతి సంవత్సరం గ్రామాలలో రికార్డు డిస్ ప్లే చేయడం జరుగుతుందని అన్నారు. రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రతి గ్రామంలో గ్రామ పరిపాలన అధికారులను నియమించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. మనిషికి ఆధార్ కార్డు లాగా భూమికి భూదార్ సంఖ్య కేటాయింపు ప్రణాళిక చేస్తుందని దీని ద్వారా భూ ఆక్రమణలకు చెక్ పెట్టవచ్చని అన్నారు. పెండింగ్ లో ఉన్న సాధా బైనామా పరిష్కారం కోసం భూ భారతి చట్టంలో ప్రభుత్వం అవకాశం కల్పించిందని అన్నారు..

## విద్యార్థులకు ప్రోగ్రెస్ కార్డుల పంపిణీ

అక్షర వేదం/ధరూర్: ధరూర్ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉప్పేరు లో సబ్జెక్టు ఉపాధ్యాయులు మరియు తరగతి ఉపాధ్యాయుల సహకారంతో నిన్నటి వరకు ఆన్లైన్లో పొందుపరిచిన విద్యార్థుల మార్కులను ప్రగతి పత్రంగా డౌన్లోడ్ చేసుకుని విద్యార్థులకు అందించడం జరిగింది.అనంతరం జరిగిన పేరెంట్ టీచర్స్ మీటింగ్ లో విద్యార్థుల ప్రగతి గురించి వచ్చే సంవత్సరం విద్యార్థుల క్రమశిక్షణ మరియువిద్యా సంబంధిత అంశాల గురించి, ప్రభుత్వ పథకాల గురించి, మధ్యాహ్నం భోజనం గురించి ,వివిధ సందర్భాల్లో అంశాలుగా నిర్వహించే పలు కార్యక్రమాల వల్ల విద్యార్థులు ఏ విధంగా ఉత్తేజం పొందుతారో వివరించడం జరిగింది. ప్రభుత్వం తరఫున వచ్చిన కంప్యూటర్ ల్యాబ్ మరియు సైన్స్ లాబ్ల వల్ల విద్యార్థులు తమ మనోల్లాసానికి కొత్త ఆలోచనలను జోడించే అవకాశం ఉంటుందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు గౌరీ శంకర్ తెలిపారు.ఈ కార్యక్రమానికి అధ్యక్షులుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులుడి.గౌరీశంకర్ ఆరు నుండి 9 తరగతుల విద్యార్థుల అభ్యున్నతిని - ప్రగతిని నమోదు చేసే తరగతి ఉపాధ్యాయులు రాజలక్ష్మి స్వప్న సంపత్ కుమార్ జగదీశ్వరాచారి రాజేందర్ సాయి సుధాకర్ కవిత విద్యార్థులకు ప్రగతి పత్రంగా ప్రోగ్రెస్ కార్డులు ఇచ్చి పరీక్షల్లో వచ్చిన మార్కులు మరియు వారి అటెండెన్స్ లు, వారి తల్లిదండ్రుల వద్ద చూయించి తీసుకురావాల్సిందిగా తెలిపారు. 2024 - 2025 విద్యా సంవత్సరం నేటితో సక్సెస్ ఫుల్ గా ముగిసిందని ప్రధానోపాధ్యాయులు తెలిపారు.



# మే(1) డే ఉత్సవాలను విజయవంతం చేయండి

- మేడే ఉత్సవాల పోస్టర్ను ఆవిష్కరించిన ఏఐటీయూసీ నాయకులు
- ఏఐటియుసి హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కు రాజ్ గౌడ్




**అక్షర వేదం/పరకాల, ఏప్రిల్ 23:** హనుమకొండ జిల్లాలో వాడవాడలో జరిగే మే డే ఉత్సవాలకు కార్మికులు, కర్షకులు, అసాంఘిక కార్మికులు, బజార్ హమాలీలు, మున్సిపాలిటీ కార్మికులు, గ్రామపంచాయతీ కార్మికులు, ఆశా వర్కర్లు, అంగన్వాడీలు, భవన నిర్మాణ కార్మికులు, అన్ని వర్గాల కార్మికులు నేడు మే డే రోజు జరిగే ర్యాలీ, జండా ఆవిష్కరణ కార్యక్రమానికి పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని ఏఐటియుసి హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కు రాజ్ గౌడ్ పిలుపునిచ్చారు. బుధవారం ప్రపంచ కార్మిక పోరాట దినం (మే డే) సందర్భంగా పురస్కరించుకొని వాల్ పోస్టర్ను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. పరిశ్రమలలో మిల్లులలో మిషన్లలో 16 12 గంటలు 24 గంటలు కార్మికులు రెక్కలు, ముక్కలు అయ్యేగా పనిచేస్తా.. ఉంటే కార్మికులు, ఏఐటీయూసీ పోరాటం ఫలితంగా ఈరోజు ఎనిమిది గంటల పని 8 గంటల విశ్రాంతి ఎనిమిది గంటల వినోదానికై మే 1న 1986 నా సమ్మెలో పాల్గొన్న కార్మికులపై అమరవీరుల రక్తంతో యజమాన్యుల తుపాకీ తూటాలకు నెలకొరిగిన రక్తంతో తడిసి ఎగిరిన ఎగిరేసిన జెండాయే కార్మికుల ఎర్రజెండా ఈ మేడే ఏఐటీయూసీ నాటి మేడే నేటి పోరాటాలకు ఉద్యమాలకు సమ్మెలకు స్ఫూర్తి కార్మిక రాజ్యం సోషలిజం కమ్యూనిజం తెచ్చేందుకు అహర్నిశలు పనిచేస్తున్న కార్మిక సోదరి సోదరులకు మేడే విప్లవ శుభాకాంక్షలు ఈ సంవత్సరం మే డే 1 రోజున హనుమకొండ జిల్లాలో వాడవాడల ఎర్రజెండా రెపరెపలాడాలన్నారు. అదేవిధంగా కార్మికుల హక్కుల పట్ల కేంద్ర ప్రభుత్వ తీరును నిరసిస్తూ.. మే 20న జరిగే దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కోకిల శంకర్, శ్రీపతి కుమారస్వామి, రేణిగుంట్ల రాజయ్య, బొట్ల భద్రయ్య, కోట యాదగిరి, మోరే రవి, కోయడ భద్రయ్య, శ్రీపతి శ్రీనివాస్, శంకర్, వెంకటేష్, జగన్, బొట్ల రాజు, పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

# జమ్మూ కాశ్మీర్లో ఉగ్ర మూకల దాడిని ఖండిస్తూ బిజెపి నిరసన...

- క్యాండిల్ ర్యాలీ దిష్టిబొమ్మ దహనం...
- ఉగ్రవాద మూర?త్వానికి మతం ప్రామాణికమైంది..
- మతం పేరుతో మారణ హెూమం సృష్టించాలనుకోవడం అవివేకం..
- బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి...








**అక్షర వేదం/కరీంనగర్,ఏప్రిల్23:** జమ్మూ కాశ్మీర్ పహల్గాం లో ఉగ్రమూకల దాడిని ఖండిస్తూ బిజెపి జిల్లా శాఖ ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం కరీంనగర్లోని తెలంగాణ చౌక్లో భారీ నిరసన కార్యక్రమం చేపట్టింది. ఉగ్రమూకల దిష్టిబొమ్మ ను దహనం చేసి,.మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. ఇట్టి ప్రోగ్రాంలో పాల్గొన్న బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ జమ్మూ కాశ్మీర్ పహల్గామ్ లో ఉగ్రవాదుల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నట్లు ఆయన తెలిపారు. అలాగే దాడి గడలలో గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. కుల, మత, ప్రాంత భేదాలు లేకుండా అన్నదమ్ముళ్ల కలిసిమెలిసి బతుకుతున్న భారతదేశంలో మతం పేరుతో ఉగ్ర మూకలు మారణ హెూమం సృష్టించాలనుకోవడం అవివేకమన్నారు. పర్యాటకులను, సామాన్య ప్రజలను చుట్టూ ముట్టి ఆటవికంగా హత్య చేసి గెలిచామ నుకోవడం పిరికిపందల చర్యగా అభివర్ణించారు. ఉగ్ర మూకల దాడిలో ఆగిన ఊపిరి ప్రతి భారతీయుల్లోనూ ఉద్రేకాన్ని రగిలించిందన్నారు. ప్రశాంతంగా ఉన్న జమ్మూ కాశ్మీర్లో మతం ముసుగులో దాడి చేసిన మతోన్మాద ఉగ్రవాదుల చర్యలను, దాడిని ప్రపంచ దేశాలు ముక్తకంఠంతో ఖండిస్తున్నాయని చెప్పారు . ఉగ్ర మూకల దాడి ఇదొక క్రూరమైన, హేయమైన , అమానవీయమైన చర్య అని పేర్కొన్నారు. మతం పేరుతో దాడులకు తెగ బడిన ఉగ్రమూకల చెడ్డ ఉద్దేశాలు ఎప్పటికీ విజయవంతం కాలేవన్నారు. ఉగ్రమూకల రియాక్షన్ కు భారత ప్రభుత్వం సరైన సమాధానం చెప్పే పనిలో ఉందనీ, ఉగ్రవాదులు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఉగ్రవాదులు ఇలాంటి దొంగ దెబ్బలతో భారతీయుల ఆత్మస్థైర్యాన్ని దేబ్బ తీయలేరని, భారతదేశం ఎవరికి తలవంచదని, ధైర్యంగా నిలుస్తుందన్నారు. కార్యక్రమానికి ముందు హుజురాబాద్ బిజెపి శాఖ ఆధ్వర్యంలో ఉగ్రవాదుల దాడి నిరసిస్తూ చేపట్టిన కార్యక్రమంలో గంగాడి కృష్ణారెడ్డి పాల్గొని మాట్లాడారు.

# భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ

**అక్షర వేదం/గంగాధర, ఏప్రిల్ 23 :** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలోని మధుర నగర్ చౌరస్తాలో జమ్మూ కాశ్మీర్లోని పహల్గాం సమీపంలోని బైసరణ్ లోయలో జరిగిన ఉగ్రదాడిలో పర్యాటకులు మృతిచెందిన దారుణ సంఘటనను తీవ్రంగా ఖండిస్తూ, మృతి చెందిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని గంగాధర మండల భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మధురానగర్ చౌరస్తాలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించడం జరిగింది.



# ప్రపంచ కార్మిక పోరాట దినం 139వ మేడే జయప్రదం చేయండి

- ఏఐటీయూసీ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కు రాజు గౌడ్



**అక్షర వేదం/పరకాల, ఏప్రిల్ 23:** పరిశ్రమలలో మిల్లులలో మిషన్లలో 16 12 గంటలు 24 గంటలు కార్మికులు రెక్కలు ముక్కలు అయ్యేగా పనిచేస్తా ఉంటే కార్మికులు ఏఐటీయూసీ మరి ఫలితంగా ఈరోజు ఎనిమిది గంటల పని 8 గంటల విశ్రాంతి ఎనిమిది గంటల వినోదానికై మే 1న 1986 నా సమ్మెలో పాల్గొన్న కార్మికులపై అమరవీరుల రక్తంతో యజమాన్యుల తుపాకీ తూటాలకు నెలకొరిగిన రక్తంతో తడిసి ఎగిరిన ఎగిరేసిన జెండాయే కార్మికుల ఎర్రజెండా ఈ మేడే ఏఐటీయూసీ నాటి మేడే నేటి పోరాటాలకు ఉద్యమాలకు సమ్మెలకు స్ఫూర్తి కార్మిక రాజ్యం సోషలిజం కమ్యూనిజం తెచ్చేందుకు అహర్నిశలు పనిచేస్తున్న కార్మిక సోదరి సోదరులకు మేడే విప్లవ శుభాకాంక్షలు ఈ సంవత్సరం మే డే 1 రోజున హనుమకొండ జిల్లాలో వాడవాడల ఎర్రజెండా రెపరెపలాడాలని ఈరోజు పరకాల పట్టణంలో లంక దాసరి అశోక్ జిల్లా పరకాల అధ్యక్షులు ఆధ్వర్యంలో ఈరోజు వాల్పోస్టర్ విడుదల చేయడం జరిగింది రేపు మేడే రోజు పెద్ద ఎత్తున మరి ర్యాలీ మరియు జెండా ఆవిష్కరణ ఉంటుంది కావున కార్మికులు కర్షకులు అసంఘిక కార్మికులు బజార్ అమాలీలు మున్సిపాలిటీ కార్మికులు గ్రామపంచాయతీ కార్మికులు ఆశ వర్కర్లు అంగన్వాడీలు మధ్యాహ్నం భోజనం కార్మికులు భవన నిర్మాణ కార్మికులు అన్ని రంగాల అసంఘటిత కార్మిక వర్గాలు అందరూ ఈ మేడను జయప్రదం పెద్ద పండగల జరుపుకోవాలని చెప్పేసి ఈ యొక్క ఏఐటీయూసీ కార్మికుల పక్షాన నిరంతరం పోరాటాలు చేస్తూ తమ హక్కుల కోసం తమకు ఈ కేంద్ర ప్రభుత్వం ఏవైతే నాలుగు కోడ్లుగా తీసుకువచ్చి మరి కార్మికులకు మళ్లీ తుంగలో తొక్కాలని చూస్తున్నా ఈ కేంద్ర ప్రభుత్వానికి ఈనెల వచ్చే నెల మే 20వ తారీఖున మరి దేశ వ్యాప్త సమ్మె పిలుపునివ్వడం జరిగింది ఆరోజు మరి పూర్తిస్థాయిలో కార్మికులందరూ ఈ సమ్మెలో పాల్గొంటారని చెప్పి చెప్పడం జరుగుతుంది ఈ కార్యక్రమంలో కోకిల శంకర్ శ్రీపతి కుమారస్వామి రేణిగుంట్ల రాజయ్య బొట్ల భద్రయ్య కోట యాదగిరి మోరే రవి కోయడ భద్రయ్య శ్రీపతి శ్రీనివాస్ ఓ శంకర్ రేణిగుంట్ల వెంకటేష్ ఎం జగన్ బొట్ల రాజు జే పాపయ్య ఈరోజు ఈరోజు పరకాల వ్యవసాయ మార్కెట్ లో ఏఐటియుసి మే డే పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది

# దళారులను నమ్మి రైతు సోదరులు మోసపోవద్దు...

- తెలంగాణ ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న మద్దతు ధరను పొందాలి
- జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎగ్గెటి సదానందం



**అక్షర వేదం/జమ్మికుంట,ఏప్రిల్23:** జమ్మికుంట మండలం మడిపల్లి గ్రామంలో ఇందిరా క్రాంతి పథకం ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం రోజున జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎగ్గేటి సదానందం ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు సోదరులు ఆరు కాలం పండించిన పంటలను దళారులను నమ్మి మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కేంద్రంలో మంచిగా ఆరబెట్టి తెలంగాణ ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న మద్దతు ధరను పొందాలన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ 15 నెలల వ్యవధిలోనే రైతు సోదరులు పడుతున్న ఇబందిని దృష్టిలో ఉంచుకొని ముఖ్యమంత్రి ఎనముల రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, బీసీ మరియు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ల ఆధ్వర్యంలో ఏకకాలంలో రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేసిన మరుసటి రోజు నుండి కొత్త లోన్లు ఇవ్వడం జరిగిందన్నారు సన్నపు వడ్లకు క్వింటాలకు 500 బోనస్ ఉచిత విద్యుత్తు పాటు ఏకకాలంలో ఎరువులు సబ్సిడీ పరదాలు అనేక సౌకర్యాలు కల్పించడం జరిగిందన్నారు ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతు సోదరులకు ఏమన్నా ఇబ్బందులు బార్దాను మరియు లారీల సమస్య ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గం ఇన్చార్జి ఒడితల ప్రణవ్ బాబు, జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం ల సహకారంతో వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు ఈ కార్యక్రమంలో ఇందిరా క్రాంతి పథకం ఐకెపి ఎపిఎం శ్రీనివాస్ సి సి మ్యాకమల్ల రాజమౌళి కాంగ్రెస్ పార్టీ జమ్మికుంట మండల ప్రధాన కార్యదర్శి మ్యాకమల్ల అశోక్ యువజన కాంగ్రెస్ కరీంనగర్ జిల్లా కార్యదర్శి చెన్నవేన రమేష్ కాంగ్రెస్ పార్టీ మడిపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు మంగ అశోక్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎగ్గెటి కుమారస్వామి తొర్రె సంతోష్ మర్రి శ్రీనివాస్ యువజన కాంగ్రెస్ నాయకులు రామిడి సూర్యతేజారెడ్డి మడిపల్లి యాదవ సంఘం ఉపాధ్యక్షులు తంగేళ్ల పరుశురాములు సీఏలు బొనగాని ప్రియాంక పరమేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ మోటార్ల దగ్గర కరెంటు వైర్ దొంగతనం



**అక్షర వేదం/గంగాధర, ఏప్రిల్ 23 :** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలం తాడిజెర్రి గ్రామంలో ఈరోజు ఉదయం ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు రైతులు బోరు బావులకి ఏర్పాటు చేసుకున్న వ్యవసాయ మోటార్లుకి సంబంధించిన సుమారు 300 మీటర్ల కరెంట్ వైర్లను ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు వాటిని కట్ చేసి దొంగలించడం జరిగిందని వాటి విలువ సుమారు 45,000 రూపాయలు ఉంటుందని రైతులు పాశం రవీందర్ మరియు మరో ఐదు మంది రైతులు ఈరోజు సాయంత్రం పోలీసుస్టేషన్కి వచ్చి పిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు గంగాధర SI బీ వంశీ క్రిష్ణ గారు తెలిపారు.

## జమ్ము కాశ్మీర్ పహల్గామ్ ఉగ్రవాదుల దాడిలో మరణించిన వారికి నివాళులు

- స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి దయానంద్ ముదిరాజ్



**అక్షర వేదం/వనపర్తి:** వనపర్తి నియోజకవర్గ కంటెస్టెడ్ స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి దయానంద్ ముదిరాజ్ జమ్మూ కాశ్మీర్ పహల్గామ్ లో జరిగిన ఉగ్రదాడిని ఖండించారు. ఈ సందర్భంగా ఉగ్రదాడిలో మరణించిన వారికి నివాళులర్పిస్తూ బాధిత కుటుంబాలను క్షతగాత్రులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని కోరారు.జమ్ము కాశ్మీర్లో పుల్వామా తరువాత మరోసారి ఉగ్రవాదుల దాడులు హేయమైన చర్యగా భావిస్తూనామాని కేవలం పురుషులే లక్ష్యంగా ఈ దాడి జరిగినట్లు సామాజిక మాధ్యమాల ద్వారా తెలుస్తుంది.పార్టీలకు అతీతంగా భారతదేశం అంతా ఏకతాటికీ రావాల్సిన సమయం ఇది.ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలి కేంద్ర ప్రభుత్వాలు రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టి సాగించాలి మృతుల్లో హైదరాబాదు చెందినటువంటి అధికారి కూడా ఉన్నట్లు సమాచారం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## ఎల్లమ్మ తల్లికి భోనమెత్తిన కవిత. !



**అక్షర వేదం/గోదావరిఖని: ఏప్రిల్ 23:** గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలో గౌడ కులస్తుల ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయంలో భారత జాగృతి వ్యవస్థాపకురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి బోనం సమర్పించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో కల్వకుంట్ల కవితకు ఘనంగా స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు. బుధవారం గోదావరిఖనిలో జరిగిన పలు పార్టీ ప్రైవేట్ కార్యక్రమాల్లో పాల్గొనేందుకు వచ్చిన కల్వకుంట్ల కవిత నూతనంగా నిర్మించిన ఎల్లమ్మ తల్లి ఆలయాన్ని సందర్శించి మొక్కులు చెల్లించారు. అనంతరం తెలంగాణ రాష్ట్రంలో గౌడన్నలు భక్తి శ్రద్ధలతో కొలిచే ఎల్లమ్మ తల్లి ఆలయాన్ని నిర్మించుకోవడం అభినందనీయమని, సంస్కృతి సాంప్రదాయాలకు తెలంగాణ రాష్ట్రంలో ప్రత్యేక గుర్తింపు ఉందని మన సాంప్రదాయాలను గౌరవించుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జమ్మూ కాశ్మీర్లో ఉగ్రవాదుల దాడి హేయమైన చర్య

- 28 మంది పర్యాటకుల మృతి అత్యంత బాధాకరం

**అక్షర వేదం/మంథని ఏప్రిల్ 23:** జమ్ము కాశ్మీర్లో తీవ్రవాదుల దాడిలో అసువులు బాసిన యాత్రికులకు కన్నీటి అశ్రునివాళులు కొవ్వొత్తుల ర్యాలి నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు బుధవారం రోజు మంథని గాంధీ చౌక్ నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు కొవ్వొత్తుల ర్యాలీ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు.జమ్ము కాశ్మీర్లో తీవ్రవాదుల దాడిలో అసువులుబాసిన యాత్రికులకు కన్నీటి అశ్రునివాళులు కొవ్వొత్తుల ర్యాలి నిర్వహించదండం జరిగింది. ఈ సందర్భంగా దుద్దిళ్ల శ్రీను బాబు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వైఫల్యంగానే పాకిస్తాన్ తీవ్రవాదులు జమ్ముకాశ్మీరు పై విరుచుకుపడి అమాయకులైన యాత్రికులను కాల్చి చంపడం జరిగిందని ఇప్పటికైనా కేంద్రం అలాంటివి పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ఈ చర్యకు పాల్పడిన పాకిస్తాన్ ఉగ్రవాద ముఖాలను తరిమి కొట్టాలని వారు అన్నారు. ఈ దేశ భద్రతను కాపాడాల్సిన ప్రభుత్వం పార్టీని బలోపేతం చేసుకోవడానికి మాత్రమే పనిచేస్తుందని అమాయకమైన ప్రజల ప్రాణాలను బలి ఉన్న కేంద్ర కేంద్ర ప్రభుత ధ్వజమెత్తారు.కాంగ్రెస్ పార్టీ అనుబంధ,అభిమాన సంఘం నాయకులు పాల్గొన్నారు..

